# హైదరాబాద్ పల్స్

జాతీయ తెలుగు దినపత్రిక

దేశం ముఖ్యం.... దేశ ప్రజల భద్రత ముఖ్యం.... మతం కాదు...

epaper.hyderabadpulsenews.in



విలేకరులు కావలెను

హైదరాబాద్ పల్స్ జాతీయ తెలుగు దినపత్రిక

"ఎంతకైనా తెగిస్తాం... ప్రజల గొంతుకై నిలుస్తాం" అనే నినాదంతో రెండు తెలుగు రాష్ట్రాల్లో ప్రారంభించిన హైదరాబాడ్ పల్స్ జాతీయ దినపత్రికకు తెలుగు రాష్ట్ర్షాలలోని అన్ని మండల, నియోజకవర్గాల, జిల్లాల వ్యాప్తంగా విలేకరులు కావలెను. * సీనియర్లకు ప్రాధాన్యత కలదు.

సంప్రదించవలసిన ఫోన్ నెంబర్స్

- Dr. RAHUL KUMAR 9989834020

- K. Naveen Kumar 94406 53413

www.hyderabadpulse.com HyderabadPulse @hyderabad



సీఈఓ : కె నవీన్ కుమార్ | ఎడిటర్: డా. రాహుల్ కుమార్ | సంపుటి: 03 | సంచిక : 142 | పేజీలు : 08 | శనివారం | 30-05-2026 | వెల :4/-

SIMULTANEOUSLY PUBLISHED FROM HYDERABAD, SANGAREDDY, WARANGAL, MANCHIRYAL, VIJAYWADA, GUNTUR, KURNOOL, TIRUPATI, KADAPA, BENGALURU, MUMBAI, CHENNAI, DELHI.




## 'ఈగిల్ టీమ్' పేరిట విధులు

హైడ్రాలో 16 మంది ట్రాన్స్‌జెండర్లకు ఉద్యోగాలు..

- తెలంగాణలో 16 మంది ట్రాన్స్‌జెండర్లకు ప్రభుత్వ ఉద్యోగాలు
- హైడ్రా సంస్థలో... కబ్జాల తొలగింపు విధుల్లో నియామకం
- 'హైడ్రా ఈగిల్ టీమ్' పేరుతో ప్రభుత్వ ఆస్తుల పరిరక్షణ
- ఈ ఉద్యోగం తమకు గౌరవం, ఆత్మవిశ్వాసం ఇచ్చిందని వెల్లడి
- వారి పనితీరుపై అధికారుల ప్రశంసలు

హైదరాబాద్ పల్స్,హైదరాబాద్

తెలంగాణ ప్రభుత్వం తీసుకున్న ఓ వినూత్న నిర్ణయం, సమాజంలో మార్పునకు నాంది పలుకుతోంది. హైడ్రాలో 16 మంది ట్రాన్స్‌జెండర్లకు ఉద్యోగాలు కల్పించి, వారి జీవితాల్లో కొత్త

## తడిసిన ధాన్యం సహా...
# ప్రతి గింజనూ కొంటాం

- వరి ధాన్యం కొనుగోళ్ల జాప్యంపై మంత్రి మీడియా సమావేశం
- ప్రతిపక్షాలు కావాలనే విమర్శలు చేస్తున్నాయని మండిపాటు
- లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం వస్తుందని అంచనా
- ఇప్పటికే 62 లక్షల మెట్రిక్ టన్నులు సేకరించినట్లు వెల్లడి
- ఇప్పటికే రూ.13,050 కోట్లను రైతుల ఖాతాల్లో జమ చేశామన్న మంత్రి



హైదరాబాద్ పల్స్,హైదరాబాద్

ధాన్యం కొనుగోళ్ల అంశంపై ప్రతిపక్షాలు కావాలనే రాజకీయ విమర్శలు చేస్తున్నాయని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

## 2 వేల కోట్ల బకాయిల విడుదల

- ఉద్యోగులకు ఇచ్చిన మాట నిలబెట్టుకున్న రేవంత్ రెడ్డి ప్రభుత్వం
- ఉద్యోగుల బకాయిలను 100 రోజుల్లో విడుదల చేస్తామని హామీ
- ఈ క్రమంలో తొలి విడతగా రూ.2 వేల కోట్ల బకాయిల విడుదల
- ఉద్యోగ సంఘాలు, రిటైర్డ్ ఉద్యోగులు హర్షం

## ఎంఐజీ,ఎల్ఐజీ ఫ్లాట్లు నిర్మించేందుకు
# సర్కార్ గ్రీన్‌సిగ్నల్

హైదరాబాద్ పరిధిలో ఎంఐజీ,ఎల్ఐజీ ఫ్లాట్లు నిర్మించేందుకు సర్కార్ గ్రీన్‌సిగ్నల్

జీహెచ్ఎంసీ, సైబరాబాద్, మల్కాజిగిరి కార్పొరేషన్ల పరిధిలో లక్ష ఫ్లాట్ల నిర్మాణం

పైలట్ ప్రాజెక్టు కింద 12వేల ఫ్లాట్ల నిర్మాణానికి ప్రభుత్వం అనుమతి

ఎల్ఐజీ ఫ్లాట్లకు భూమి యూడీఎస్?, రూ.5 లక్షల సబ్సిడీ

హైదరాబాద్ పల్స్,హైదరాబాద్

సొంతింటిలో నివసించాలనేది అనేకమంది పేదల కల. దీనిని సాకారం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఎంతగానో కృషి చేస్తోంది. దీనిలో భాగంగానే ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు చేపట్టింది. ఇప్పటికే తొలివిడతో చాలావరకు ఇళ్లు పూర్తయ్యి ప్రారంభోత్సవాలు చేసింది. అయితే రాజధాని నగరంలో నివసించే పేదల ఇళ్ల నిర్మాణానికి మరో కొత్త పనికి శ్రీకారం చుట్టింది. హైదరాబాద్ కోర్ అర్బన్ పరిధి (క్యూర్)లో అఫర్డబుల్ ఫ్లాట్ల నిర్మాణానికి తెలంగాణ గృహనిర్మాణ శాఖ కార్యదర్శి వీపీ గౌతమ్ ఉత్తర్వులు జారీ చేశారు. ఎంఐజీ, ఎల్ఐజీ ఫ్లాట్లు నిర్మించేందుకు హౌసింగ్ బోర్డుకు రాష్ట్ర ప్రభుత్వం అనుమతి ఇచ్చింది. పేద, మధ్యతరగతి ప్రజల కోసం లక్ష ఫ్లాట్లను నిర్మించనుంది. దీనిలో భాగంగా పైలట్ ప్రాజెక్టు కింద 12 వేల ఫ్లాట్లను నిర్మించేందుకు రాష్ట్ర ప్రభుత్వం అనుమతినిచ్చింది. ఎల్ఐజీ ఫ్లాట్లకు భూమి యూడీఎస్, రూ. 5 లక్షల సబ్సిడీ ఇవ్వనుంది. హౌసింగ్ బోర్డు, దిల్, రాజీవ్ స్వగృహ, ప్రభుత్వ భూముల్లో వీటిని నిర్మించనున్నారు. వివరాల్లోకి వెళితే కోర్ పరిధిలో లక్ష ఫ్లాట్ల నిర్మాణం : తెలంగాణ ప్రభుత్వం హైదరాబాద్ కోర్ అర్బన్



రీజియన్ పరిధిలో హౌసింగ్ బోర్డు అఫర్డబుల్ ఫ్లాట్లు నిర్మించనుంది. కేపీహెచ్‌బీ, బాగ్‌లింగంపల్లి, తదితర ప్రాంతాల్లో గతంలో చేపట్టిన విధంగా ఎల్ఐజీ, ఎంఐజీ ఫ్లాట్ల నిర్మాణం చేపట్టనుంది. జీహెచ్ఎంసీ, సైబరాబాద్, మల్కాజిగిరి కార్పొరేషన్ల పరిధిలో లక్ష ఫ్లాట్లను



## పవన్ ఒక ప్యాకేజ్ స్టార్..

జగన్ ఎక్కువ ఇస్తే అటు వెళతారు: కాంగ్రెస్ ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి

- పవన్ కల్యాణ్‌పై జడ్చర్ల కాంగ్రెస్ ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి ఫైర్
- పవన్‌ను ప్యాకేజ్ స్టార్‌గా అభివర్ణించిన ఎమ్మెల్యే
- ప్రొఫెసర్ నాగేశ్వర్‌ను విమర్శించే స్థాయి పవన్‌కు లేదని వ్యాఖ్య
- తెలంగాణ జోలికొస్తే 'గో బ్యాక్ ఆంధ్ర' ఉద్యమం తప్పదని హెచ్చరిక
- హైదరాబాద్‌లో ఆస్తులు పెట్టుకుని అమరావతి కట్టడంపై ప్రశ్న

## 22 వేల కోట్లతో
# భారీ విద్యుత్ కారిడార్..

సీఎం చంద్రబాబు కీలక సమీక్ష

- రాష్ట్రంలో గ్రీన్ ఎనర్జీ కారిడార్‌కు ప్రతిపాదనలు
- 18 గిగావాట్ల పునరుత్పాదక విద్యుత్‌ను ప్రధాన గ్రిడ్‌కు అనుసంధానించేలా ప్రణాళిక
- ప్రభుత్వ భవనాలు, పాఠశాలల్లో సోలార్ ప్యానెళ్ల ఏర్పాటు వేగవంతం చేయాలని ఆదేశం
- పీఎం సూర్యఘర్ పథకంలో ఏపీని అగ్రస్థానంలో నిలపాలని సీఎం సూచన
- రాష్ట్రంలో పెట్టుబడుల ఆకర్షణకు వరల్డ్ ఎకనమిక్ ఫోరంతో కలిసి పనిచేయాలని నిర్ణయం




హైదరాబాద్ పల్స్,డెస్క్

ఆంధ్రప్రదేశ్‌ను గ్రీన్ ఎనర్జీ హబ్‌గా మార్చే దిశగా రాష్ట్ర ప్రభుత్వం కీలక అడుగులు వేస్తోంది. పునరుత్పాదక ఇంధన ఉత్పత్తిని ప్రోత్సహించడంతో పాటు, దానిని సమర్థంగా గ్రిడ్‌కు అనుసంధానించేందుకు భారీ ప్రణాళికలు రచిస్తోంది. ఇందులో భాగంగా, సుమారు రూ.22 వేల కోట్ల వ్యయంతో 'గ్రీన్ ఎనర్జీ కారిడార్ ఫేజ్-3' నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేసింది. ఈ ప్రాజెక్టు ద్వారా 18 గిగావాట్ల గ్రీన్ ఎనర్జీని ప్రధాన గ్రిడ్‌కు అనుసంధానించాలని లక్ష్యంగా పెట్టుకుంది. రాష్ట్ర సచివాలయంలో శుక్రవారం ముఖ్యమంత్రి చంద్రబాబు విద్యుత్ శాఖ పనితీరుపై ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో గ్రీన్ ఎనర్జీ కారిడార్, విద్యుత్ సరఫరా, పీఎం సూర్యఘర్, పీఎం కుసుమ్ వంటి పథకాల అమలు పురోగతిపై విస్తృతంగా చర్చించారు. గ్రీన్ ఎనర్జీ కారిడార్ ఫేజ్-3 కింద చేపట్టనున్న చర్యలపై సీఎం ఆరా తీయగా, అధికారులు పూర్తి వివరాలు అందించారు.

## యువతను ఇలా
# నిరాశపరచకూడదు

నీట్ లీక్ వ్యవహారంపై సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్య




- పేపర్ లీక్‌తో యువత తీవ్రమానసిక క్షోభ అనుభవిస్తోందన్న సుప్రీంకోర్టు
- పేపర్ లీకేజీ వ్యవహారంలో అఫిడవిట్ దాఖలు చేసిన ఎన్టీఏ
- అన్ని పరీక్షలను పారదర్శకంగా నిర్వహించేందుకు కట్టుబడి ఉన్నట్లు వెల్లడి

హైదరాబాద్ పల్స్,డెస్క్

ఎన్నో ఆశలతో 'నీట్' పరీక్ష రాసిన యువతను ఇలా నిరాశపరచకూడదని భారత అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. గతంలో జరిగిన లీక్‌ల నుంచి గుణపాఠం నేర్చుకోలేదంటూ గతవారం కేంద్ర సంస్థ ఎన్టీఏపై సుప్రీంకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసిన విషయం తెలిసిందే. తాజాగా, నీట్

## SIR తో వాళ్ల ఓట్లు పోయే అవకాశం

రేవంత్‌రెడ్డి



హైదరాబాద్ పల్స్,హైదరాబాద్

లంబాడీ, ఆదివాసీ, వలస కార్మికులు, మహిళలకు ఓటర్ల జాబితా సమగ్ర సవరణ పెద్ద సమస్య కావొచ్చని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. గాంధీభవన్‌లో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. దళితులు, మైనార్టీలు, మహిళల ఓట్లు పోయే అవకాశం ఉందని చెప్పారు. ఎస్ఐఆర్‌తో తలెత్తే సమస్యలపై నేతలకు అవగాహన ఉండాలన్నారు. బూత్ ఎన్రోలర్లను ఎస్ఐఆర్ విషయంలో వినియోగించుకోవాలన్నారు. అన్ని నియోజకవర్గాల్లో ఇన్‌చార్జిలు సరిగా పనిచేస్తే.. ఒక్క ఓటు తొలగించకుండా చూడొచ్చన్నారు.

## ఇరాన్‌తో ఒప్పందంపై తుది నిర్ణయం
# తీసుకోబోతున్నాం

ఇరాన్ అణ్వాయుధాలను ఎప్పటికీ కలిగి ఉండరాదని స్పష్టం

హర్మూజ్ జలసంధిని తక్షణమే తెరవాలని డిమాండ్

ఒప్పందంలో ఎలాంటి నగదు లావాదేవీలు ఉండవని వెల్లడి

ఈ పరిణామాలు భారత్ ఇంధన భద్రతకు అత్యంత కీలకం

హైదరాబాద్ పల్స్,డెస్క్

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇరాన్‌తో ఒక కీలక ఒప్పందంపై తుది నిర్ణయం తీసుకోబోతున్నట్టు సంచలన ప్రకటన చేశారు. ఇరాన్ ఎప్పటికీ అణ్వాయుధాలను తయారు చేయబోమని హామీ ఇవ్వడంతో పాటు, హర్మూజ్ జలసంధిని తిరిగి తెరవడం వంటి కఠిన షరతులను శుక్రవారం ఆయన నిర్దేశించారు. ఈ ఒప్పందానికి ఇరాన్ అంగీకరించిందా లేదా అనే దానిపై స్పష్టత ఇవ్వనప్పటికీ, తుది నిర్ణయం కోసం వైట్‌హౌస్‌లోని సిచ్యుయేషన్ రూమ్‌లో సమావేశమవుతున్నట్లు తెలిపారు. సోషల్ మీడియాలో చేసిన ఒక పోస్టులో





## మాజీ మంత్రి గాదె వెంకటరెడ్డి
# కన్నుమూత

హైదరాబాద్ పల్స్,డెస్క్

మాజీ మంత్రి గాదె వెంకటరెడ్డి కన్నుమూశారు. ఆయన వయస్సు 85 సంవత్సరాలు. వయోభారం కారణంగా.. గత కొంత కాలంగా అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న ఆయన.. శుక్రవారం హైదరాబాద్‌లోని నివాసంలో మృతి చెందారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఆయన ఐదుసార్లు ఎమ్మెల్యేగా గెలుపొందారు. 1940, జులై 10వ తేదీన ప్రకాశం జిల్లా

## ముగిసిన బండి భగీరథ్
# పోలీసు కస్టడీ



- చర్లపల్లి జైలుకు తరలింపు
- ముగిసిన బండి భగీరథ్ 3 రోజుల పోలీసు విచారణ
- కోర్టులో హాజరుపర్చిన అనంతరం భగీరథ్‌ను మళ్లీ చర్లపల్లి జైలుకు తరలింపు
- పోక్సో కేసులో ఇప్పటికే రిమాండ్ ఖైదీగా ఉన్న బండి భగీరథ్

హైదరాబాద్ పల్స్,హైదరాబాద్

పోక్సో కేసులో నిందితుడైన బండి భగీరథ్‌ను పోలీసులు మూడో రోజు విచారణ చేశారు. పేట్‌బషీరాబాద్ పోలీస్‌స్టేషన్‌లో అతడిని పలు ప్రశ్నలు అడిగారు. శుక్రవారం భగీరథ్ మూడు రోజుల పోలీస్ కస్టడీ ముగిసింది. ఈ నేపథ్యంలో నిందితుడిని మల్కాజ్‌గిరి కోర్టులో న్యాయమూర్తి ఎదుట హాజరుపర్చారు. అనంతరం కోర్టు

# యువతను ఇలా నిరాశపరచకూడదు

**మొదటి పేజీ రువాయి**

పరీక్ష పేపర్ లీక్ కావడం వల్ల యువత తీవ్రమైన మానసిక క్షోభను అనుభవిస్తోందని వ్యాఖ్యానించింది.

**అఫిడవిట్ దాఖలు చేసిన ఎన్టీఏ**

ఈ ఏడాది మే 3వ తేదీన దేశవ్యాప్తంగా జరిగిన నీట్–యూజీ 2026 పరీక్ష పేపర్ లీకేజీ వ్యవహారంలో నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్టీఏ) సుప్రీంకోర్టులో అఫిడవిట్ దాఖలు చేసింది. తన పర్యవేక్షణలో నిర్వహించే అన్ని పరీక్షలను పారదర్శకంగా నిర్వహించేందుకు కట్టుబడి ఉన్నట్లు పేర్కొంది. పేపర్ లీకేజీ, మాల్ ప్రాక్టీస్ వంటి ఘటనలు జరగకుండా ఉండేలా చర్యలు చేపట్టేందుకు కేంద్ర విద్యాశాఖతో కలిసి పనిచేస్తున్నట్లు పేర్కొంది. పరీక్షల్లో పారదర్శకతను పెంచేందుకు కేంద్రం ఏర్పాటు చేసిన మాజీ ఇస్రో ఛైర్మన్ కె. రాధాకృష్ణన్ కమిటీ సిఫార్సులలో చాలావరకు ఇప్పటికే అమలు చేసినట్లు తెలిపింది. పరీక్ష విధానంలో తాము తీసుకొచ్చిన సంస్కరణలు, భద్రతా మార్పులను కోర్టుకు వివరించింది. ఎన్టీఏ సంస్థాగత నిర్మాణాన్ని బలోపేతం చేయడం కోసం 16 కొత్త సీనియర్ పోస్టులను ఏర్పాటు చేశామని, టెక్నాలజీ ఆపరేషన్స్, టెస్ట్ సెక్యూరిటీ పర్యవేక్షణకు ఇద్దరు జాయింట్ సెక్రటరీల స్థాయి అధికారులను అడిషనల్ డైరెక్టర్స్ జనరల్‌గా నియమించినట్లు అఫిడవిట్‌లో పేర్కొంది. పరీక్ష కేంద్రాల్లో సీసీటీవీలను ఏర్పాటు చేయడం, పరీక్ష పూర్తయ్యాక 90 రోజుల పాటు ఫుటేజీని భద్రపరచాలని ఆదేశించినట్లు తెలిపింది. భవిష్యత్తులో నీట్ పరీక్షలను కంప్యూటర్ ఆధారిత పరీక్ష మోడ్‌లో నిర్వహించాలా లేక పెన్ అండ్ పేపర్ పద్ధతిలోనే కొనసాగించాలా అనే అంశంపై అత్యున్నతస్థాయి కమిటీ సంబంధిత మంత్రిత్వ శాఖతో సంప్రదింపులు జరిపి త్వరలో ఓ నిర్ణయం తీసుకోనుందని కోర్టుకు సమర్పించిన అఫిడవిట్‌లో పేర్కొంది. ఐఐటీ, యూజీసీ, సీబీఎస్ఈ తదితర సంస్థల నిపుణులను ఎగ్జామినేషన్ మేనేజ్‌మెంట్‌లో భాగస్వామ్యం చేసినట్లు ఎన్టీఏ కోర్టుకు తెలిపింది.

# 'ఈగిల్ టీమ్' పేరిట విధులు

**మొదటి పేజీ రువాయి**

వెలుగులు నింపింది. ఈ చొరవ ద్వారా వారికి గౌరవప్రదమైన జీవనోపాధిని అందించి, ప్రభుత్వ ఆస్తుల పరిరక్షణలో భాగస్వాములను చేసింది. ఈ బృందంలో 11 మంది ట్రాన్స్ మహిళలు, ఐదుగురు ట్రాన్స్ పురుషులు ఉన్నారు. హైదరాబాద్, చుట్టుపక్కల ప్రాంతాల్లో చెరువులు, ప్రభుత్వ భూములపై అక్రమ కట్టడాలను తొలగించడంలో వీరు చురుగ్గా పాల్గొంటున్నారు. కబ్జాదారులు ఎంతటి పలుకుబడి ఉన్నవారైనా భయపడకుండా, నిర్భయంగా తమ విధులను నిర్వర్తిస్తున్నారు. వీరిని 'హైడ్రా ఈగిల్ టీమ్'గా పిలుస్తున్నారు. ఈ ఉద్యోగం తమకు కేవలం జీవనోపాధి మాత్రమే కాదని, జీవితానికి కొత్త గుర్తింపును, ఆత్మగౌరవాన్ని ఇచ్చిందని వారు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. హైడ్రా యూనిఫాం ధరించి విధులకు హాజరవడం తమకు ఎంతో గర్వకారణమని చెబుతున్నారు. ఇటీవల సంగారెడ్డి జిల్లా అమీన్‌పూర్ మండలంలోని ఐలాపూర్‌లో 862 ఎకరాల విలువైన ప్రభుత్వ భూమిని, మాదాపూర్‌లోని ఎదులకుంట చెరువును కబ్జాదారుల బారి నుంచి కాపాడటంలో ఈ బృందం కీలక పాత్ర పోషించింది. కబ్జాల తొలగింపు సమయంలో ప్రజలకు నచ్చజెప్పడం, మహిళలతో మాట్లాడి ఉద్రిక్తతలు తగ్గించడం, అధికారులు–ప్రజల మధ్య సమన్వయం చేయడంలో వీరు అద్భుతమైన నైపుణ్యం ప్రదర్శిస్తున్నారని హైడ్రా అధికారులు తెలిపారు. క్షేత్రస్థాయిలో అద్భుత ఫలితాలు సాధిస్తున్నారని ప్రశంసించారు. "గతంలో బతుకుదెరువు కోసం అడుక్కునేవాళ్లం. ఎక్కడికి వెళ్లినా హేళన చేసేవారు. పని అడిగితే ముఖం మీదే లేదనేవారు. కానీ, ఇప్పుడు యూనిఫాంలో విధులకు వెళుతుంటే అందరూ మర్యాదగా మాట్లాడుతున్నారు" అని తాన్ని రాయ్ ఆనందంగా చెప్పారు. "అవకాశం ఇస్తే ట్రాన్స్‌జెండర్లు ఏ రంగంలోనైనా రాణించగలరు. హైడ్రాలో మా విధులే దీనికి నిదర్శనం. ఇక్కడ అధికారులు, ఇతర సిబ్బంది మమ్మల్ని సమానంగా చూస్తారు" అని గాయత్రి తెలిపారు. ఈ ఉద్యోగం వల్ల వీరు ఇప్పుడు ఆర్థికంగా స్థిరపడి, తమ కుటుంబాలకు అండగా నిలుస్తున్నారు. అన్నిటికంటే ముఖ్యంగా 'మేము కూడా సమాజానికి సేవ చేయగలం' అనే ఆత్మవిశ్వాసం వారిలో వెల్లివిరుస్తోంది.

## ఇరాన్‌తో ఒప్పందంపై తుది నిర్ణయం
# తీసుకోబోతున్నాం

**మొదటి పేజీ రువాయి**

ట్రంప్ ఈ వివరాలను వెల్లడించారు. "ఇరాన్ ఎప్పటికీ అణ్వాయుధాన్ని లేదా బాంబును కలిగి ఉండరాదని ఈ ఒప్పందంలో భాగంగా అంగీకరించాలి" అని ఆయన స్పష్టం చేశారు. ప్రపంచ ఇంధన సరఫరాలకు కీలకమైన హర్మూజ్ జలసంధిని ఎలాంటి రుసుములు లేకుండా, నౌకల రాకపోకలకు తక్షణమే తెరవాలని డిమాండ్ చేశారు. అమెరికా నావికాదళ దిగ్బంధనం కారణంగా జలసంధిలో చిక్కుకున్న నౌకలు ఇకపై తమ ప్రయాణాన్ని కొనసాగించవచ్చని తెలిపారు. జలసంధిలో అమర్చిన మైన్‌లను ఇప్పటికే తొలగించామని, మిగిలిన వాటిని ఇరాన్ తొలగిస్తుందని పేర్కొన్నారు. సుమారు 11 నెలల క్రితం అమెరికా బీ2 బాంబర్ దాడి వల్ల పర్వతాల కింద కూరుకుపోయిన 'అణు ధూళి'గా పేర్కొంటున్న ఇంధన పదార్థాన్ని వెలికితీసి నాశనం చేస్తామని ట్రంప్ తెలిపారు. ఈ ఆపరేషన్‌ను ఇరాన్, అంతర్జాతీయ అణు ఇంధన సంస్థ (ఐఏఈఏ) సహకారంతో అమెరికా నిర్వహిస్తుందని వివరించారు. ఈ ఒప్పందంలో భాగంగా ఎలాంటి నగదు లావాదేవీలు ఉండవని ట్రంప్ స్పష్టం చేశారు. అంతగా ప్రాధాన్యం లేని ఇతర అంశాలపై అంగీకారం కుదిరిందని చెప్పినప్పటికీ, వాటి వివరాలను వెల్లడించలేదు. హర్మూజ్ జలసంధికి సంబంధించిన ఏ పరిణామమైనా ప్రపంచ ఇంధన మార్కెట్లపై తీవ్ర ప్రభావం చూపుతుంది. ముఖ్యంగా, భారత్ తన ముడి చమురు అవసరాలలో ఎక్కువ భాగాన్ని ఈ ప్రాంతం నుంచే దిగుమతి చేసుకుంటున్నందున, ఇక్కడ జరిగే పరిణామాలు దేశ ఇంధన భద్రత, రవాణా ఖర్చులు, ద్రవ్యోల్బణంపై ప్రభావం చూపే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో అమెరికా–ఇరాన్ మధ్య కుదిరే ఏ ఒప్పందమైనా భారత్‌కు అత్యంత కీలకం కానుంది.

# 2 వేల కోట్ల బకాయిల విడుదల

**మొదటి పేజీ రువాయి**

తెలంగాణ రాష్ట్రంలోని ప్రభుత్వ ఉద్యోగులకు కాంగ్రెస్ సర్కారు శుభవార్త చెప్పింది. పెండింగ్ బకాయిల తొలి విడత మొత్తాన్ని ఇవాళ విడుదల చేశారు. ఉద్యోగుల సుదీర్ఘకాల బకాయిలను కేవలం 100 రోజుల్లో రూ.6,000 కోట్లు విడుదల చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి మల్లుభట్టి విక్రమార్క ఉద్యోగ జేఏసీ నాయకులకు స్పష్టమైన హామీ ఇచ్చిన విషయం తెలిసిందే. ఈ హామీని నెరవేర్చే దిశగా, రాష్ట్ర ఆర్థికశాఖ మంత్రి, ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఆదేశాల మేరకు ఆర్థికశాఖ ముఖ్య కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా ఈరోజు తొలి విడతగా రూ. 2,000 కోట్ల నిధులను విడుదల చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ నిధులతో రిటైర్డ్ ఉద్యోగులకు సంబంధించి కీలకమైన బకాయిలను ప్రభుత్వం పూర్తిగా చెల్లించింది. రిటైర్డ్ ఉద్యోగుల జనరల్ ప్రావిడెంట్ ఫండ్ బకాయిల మొత్తాన్ని క్లియర్ చేశారు. అదేవిధంగా రిటైర్డ్ ఉద్యోగులకు సంబంధించి మే 2025 వరకు పెండింగ్‌లో ఉన్న కమ్యూటేషన్ బకాయిలను కూడా పూర్తిగా చెల్లించారు. ముందస్తు ప్రణాళికలు, పక్కా కార్యాచరణతోనే ఇది సాధ్యమైందని తెలంగాణ ప్రభుత్వం తెలిపింది. ఇచ్చిన మాట ప్రకారం మిగిలిన రూ. 4,000 కోట్ల బకాయిలను కూడా నిర్ణీత గడువులోగా ఉద్యోగుల ఖాతాల్లో జమ చేయడానికి తమ ప్రభుత్వం శరవేగంగా కసరత్తు చేస్తోందని వెల్లడించింది. ఉద్యోగుల పట్ల ప్రభుత్వం శ్రద్ధ చూపుతున్నదనడానికి ఇది నిదర్శనమని, ప్రభుత్వం వేగంగా నిర్ణయాలు తీసుకుంటోందని ఉద్యోగ సంఘాల నాయకులు, రిటైర్డ్ ఉద్యోగులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# పవన్ ఒక ప్యాకేజ్ స్టార్..

**మొదటి పేజీ రువాయి**

ఏపీ డిప్యూటీ సీఎం, జనసేన అధినేత పవన్ కల్యాణ్‌పై తెలంగాణ కాంగ్రెస్ ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. పవన్‌ను ఒక 'ప్యాకేజ్ స్టార్' అని అభివర్ణిస్తూ, భవిష్యత్తులో వైఎస్ జగన్ ఎక్కువ ప్యాకేజీ ఇస్తే ఆయనకు మద్దతు ఇవ్వడానికి కూడా వెనుకాడరని ఎద్దేవా చేశారు. జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి చేసిన ఈ వ్యాఖ్యలు రాజకీయంగా కలకలం రేపుతున్నాయి. ప్రముఖ రాజకీయ విశ్లేషకుడు ప్రొఫెసర్ కె. నాగేశ్వర్‌ను విమర్శించే స్థాయి, అర్హత పవన్ కల్యాణ్‌కు లేవని అనిరుధ్ రెడ్డి అన్నారు. "దమ్ముంటే తెలంగాణకు వచ్చి ప్రొఫెసర్ నాగేశ్వర్‌ను అరెస్ట్ చేయండి. ఆయన ఇంటి ముందు నేను అడ్డుగా నిలబడతా" అంటూ పవన్‌కు బహిరంగ సవాల్ విసిరారు. తెలంగాణ బిడ్డల జోలికి ఆంధ్రప్రదేశ్ నుంచి ఎవరైనా రావాలని చూస్తే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని, అవసరమైతే మళ్లీ 'గో బ్యాక్ ఆంధ్ర' ఉద్యమం మొదలవుతుందని ఆయన తీవ్రంగా హెచ్చరించారు. ఈ సందర్భంగా ఏపీ రాజకీయ నేతల తీరుపై ఆయన మండిపడ్డారు. "మీరంతా ఉండేది హైదరాబాద్‌లో, ఆస్తులు సంపాదించుకునేది ఇక్కడే. మరి అన్ని వేల కోట్లు పెట్టి అమరావతిని ఎందుకు కట్టుకుంటున్నారు?" అని ప్రశ్నించారు. రాజకీయాల కోసం ప్రాంతీయ విద్వేషాలను రెచ్చగొట్టడం సరికాదని, తెలంగాణ ప్రజలను తక్కువ చేసి మాట్లాడితే చూస్తూ ఊరుకోబోమని అనిరుధ్ రెడ్డి స్పష్టం చేశారు.

# ముగిసిన బండి భగీరథ్ పోలీసు కస్టడీ

**మొదటి పేజీ రువాయి**

ఆదేశాలతో చర్లపల్లి జైలుకు తరలించారు.

ఇన్‌స్టా, వాట్సాప్ చాటింగ్ ఆధారంగా

విచారణలో పోలీసులు ప్రధానంగా బాధితురాలితో సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్స్ అయిన ఇన్‌స్టాగ్రామ్, వాట్సప్, స్నాప్‌చాట్‌లలో చాటింగ్‌లకు సంబంధించిన వాటిపై ప్రశ్నించినట్లు సమాచారం. ఇందులో ఇప్పటికే కొన్ని ఆధారాలను సేకరించారు. వాటి ఆధారంగానే బండి భగీరథ్‌ను లోతుగా ప్రశ్నించినట్లు తెలుస్తోంది. కేసు దర్యాప్తు అధికారి డీసీపీ రితిరాజ్, పేట్‌బషీరాబాద్ సీఐ విజయ్‌వర్ధన్ ఆధ్వర్యంలో(పోలీసు కస్టడీ) నిందితుడి పోలీసు విచారణను పూర్తి చేశారు.

విచారణలో భాగంగా సీన్ రీకన్‌స్ట్రక్షన్

మే 16వ తేదీన పోక్సో కేసులో అరెస్టైన బండి భగీరథ్‌ను పేట్‌బషీరాబాద్ పోలీసులు మే 27వ తేదీన చర్లపల్లి జైలు నుంచి కస్టడీకి తీసుకున్నారు. మూడు రోజుల విచారణలో భాగంగా తొలిరోజు క్రైమ్ సీన్ రీకన్‌స్ట్రక్షన్ కోసం మొయినాబాద్‌లోని అనన్య ఫామ్ హౌస్‌కు తీసుకెళ్లారు. నిందితుడు అక్కడ తనను వేధించినట్లు బాధితురాలు ఫిర్యాదు పేర్కొన్న నేపథ్యంలో ఆ రోజు ఏం జరిగిందో వివరాలన్నీ తాజాగా భగీరథ్ నుంచి కూడా సేకరించారు. దాదాపు గంటపాటు ఫామ్‌హౌస్‌లో విచారణ చేసిన పోలీసులు కొన్ని కీలక వివరాలు రాబట్టారు. అనంతరం బాలానగర్‌లోని కూకట్‌పల్లి డీసీపీ కార్యాలయానికి తీసుకు వెళ్లి విచారణ చేశారు. రెండోరోజు కూడా భగీరథ్‌ను పోలీసులు కస్టడీలోకి తీసుకున్నారు. పేట్ బషీరాబాద్ పోలీస్ స్టేషన్‌లో ఉదయం నుంచి సాయంత్రం వరకు వివిధ అంశాలపై ప్రశ్నించారు. బాధితురాలితో గతంలో చేసిన చాటింగ్ గురించి ప్రధానంగా ప్రశ్నించినట్లు సమాచారం. వాట్సప్, ఇన్?స్టాగ్రామ్, స్నాప్‌చాట్‌లో చేసిన చాటింగ్ గురించి ఆరా తీశారు. బాధితురాలు, ఆమె తల్లి ఇచ్చిన వాంగ్మూలం ఆధారంగా అనుబంధ ప్రశ్నలు వేశారు. మరోవైపు దర్యాప్తులో భాగంగా పోలీసులు గతంలో బాధితురాలితో తిరిగిన ప్రదేశాల పుటేజ్, కాల్ డేటా ఆధారాలను సేకరించారు. తన మైనర్ కుమార్తెను భగీరథ్ లైంగికంగా వేధించాడంటూ ఆ బాలిక తల్లి మే 8న పేట్‌బషీరాబాద్ పోలీస్‌స్టేషన్‌లో కంప్లైంట్ చేయగా కేసు నమోదైన విషయం తెలిసిందే.

# మాజీ మంత్రి గాదె వెంకటరెడ్డి కన్నుమూత

**మొదటి పేజీ రువాయి**

ఇంకొల్లు మండలం పావులూరులో గాదె వెంకటరెడ్డి జన్మించారు. న్యాయశాస్త్రం అభ్యసించిన ఆయన.. ప్రజాసేవపై ఉన్న ఆసక్తితో కాంగ్రెస్ పార్టీలో చేరారు. 1967లో అసెంబ్లీ ఎన్నికల్లో పర్చూరు అసెంబ్లీ స్థానం నుంచి ఎన్నికల బరిలో నిలిచి గెలిచారు. అలా 27 ఏళ్ల వయస్సులో ఆయన అసెంబ్లీలో అడుగు పెట్టారు. అనంతరం జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసినా ఆయన వరుస ఓటములను చవిచూశారు. 1991లో జరిగిన ఉప ఎన్నికల్లో ఆయన విజయం సాధించారు. 1994లో పర్చూరు అసెంబ్లీ స్థానం నుంచి ఆయన గెలుపొంది.. నేదురుమల్లి జనార్ధన్ రెడ్డి, కోట్ల విజయభాస్కరరెడ్డి కేబినెట్లలో మంత్రిగా పని చేశారు. 2004, 2009 అసెంబ్లీ ఎన్నికల్లో బాపట్ల నియోజకవర్గం నుంచి విజయం సాధించారు. వైఎస్ రాజశేఖర్ రెడ్డి, కొణిజేటి రోశయ్య మంత్రివర్గాల్లో దేవాదాయ శాఖ మంత్రిగా వెంకటరెడ్డి పని చేశారు.

# తడిసిన ధాన్యం సహా ప్రతి గింజనూ కొంటాం

**మొదటి పేజీ రువాయి**

మండిపడ్డారు. ఈ ఏడాది తెలంగాణ ప్రభుత్వం వరి కొనుగోలు కోసం చేస్తున్నంత ఖర్చు భారతదేశ చరిత్రలో ఏనాడూ ఏ ప్రభుత్వమూ చేయలేదని స్పష్టం చేశారు. ఈ విషయాన్ని స్వయంగా కేంద్ర ప్రభుత్వమే అంగీకరించిందని గుర్తు చేశారు. 2025–26 ఆర్థిక సంవత్సరానికి గాను దేశవ్యాప్తంగా వరి కొనుగోళ్లు జరపడంలో తెలంగాణ రాష్ట్రం దేశంలోనే నంబర్ వన్ స్థానంలో నిలిచిందని మంత్రి వెల్లడించారు.

**చివరి గింజ వరకు కొంటాం**

రైతులను ఆదుకుంటామంటూ బీజేపీ నాయకులు క్షేత్రస్థాయిలో నాటకీయ నిరసనలు చేస్తున్నారని ఉత్తమ్ కుమార్ రెడ్డి విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరల విధానం ప్రకారమే తాము ధాన్యాన్ని సేకరిస్తున్నామని, రైతులు పండించిన చివరి గింజ వరకు కొనుగోలు చేస్తామని హామీ ఇచ్చారు. ఈ యాసంగి సీజన్ పంటలో రాష్ట్రవ్యాప్తంగా 141 లక్షల మెట్రిక్ టన్నుల వరిధాన్యం పండిందని, అందులో 75 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు కేంద్రాలకు వస్తుందని అంచనా వేశామన్నారు. అయితే, కేంద్ర ప్రభుత్వం ఇందులో కేవలం 52 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని మాత్రమే కొనుగోలు చేస్తామని ముందే చెప్పిందని వెల్లడించారు. మిగిలిన అదనపు ధాన్యాన్ని రైతుల ప్రయోజనాల కోసం రాష్ట్ర ప్రభుత్వమే అప్పు చేసి మరి కనీస మద్దతు ధరకు కొనుగోలు చేస్తోందని స్పష్టం చేశారు.

**తడిసిన ధాన్యం కూడా కొనుగోలు**

ఈ యాసంగి పంటలో ఇప్పటివరకు రికార్డు స్థాయిలో 62 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని సేకరించినట్లు మంత్రి తెలిపారు. గతంలో ఏ ప్రభుత్వమూ చేయని విధంగా రాష్ట్రవ్యాప్తంగా 8,575 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశామని, అక్కడ రైతులకు అవసరమైన అన్ని మౌలిక సదుపాయాలను కల్పించామని పేర్కొన్నారు. కొనుగోలు చేసిన ధాన్యానికి సంబంధించి ఇప్పటికే రూ.13,050 కోట్లను నేరుగా రైతుల ఖాతాల్లో జమ చేసినట్లు వెల్లడించారు. అకాల వర్షాలకు తడిసిన ధాన్యాన్ని సైతం ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని, రైతులు ఆందోళన చెందవద్దని భరోసా ఇచ్చారు.

**రవాణా కోసం ప్రత్యేక చర్యలు**

ధాన్యం రవాణాలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఇసుక లారీలను, అలాగే ఇతర ఫ్యాక్టరీల్లో నడిచే భారీ వాహనాలను కూడా ధాన్యం సేకరణకు ఉపయోగించాలని భావిస్తున్నట్లు మంత్రి చెప్పారు. ఇందుకోసం వాహనాలను కేటాయించాలని ఆయా యాజమాన్యాలను కోరినట్లు తెలిపారు. అయితే, ప్రస్తుతం హమాలీల కొరత కొంత వేధిస్తోందని, బీహార్, బెంగాల్ రాష్ట్రాల నుంచి వచ్చే వలస కార్మికులపైనే ఇందుకు ఎక్కువగా ఆధారపడాల్సి వస్తోందని మంత్రి వివరించారు. ఈ ఇబ్బందులను కూడా అధిగమించి కొనుగోలు ప్రక్రియను వేగంగా పూర్తి చేస్తామని ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు.

## 22 వేల కోట్లతో
# భారీ విద్యుత్ కారిడార్..

**మొదటి పేజీ రువాయి**

రాష్ట్రంలో ఉత్పత్తి అయ్యే 18 గిగావాట్ల హరిత విద్యుత్‌ను ప్రధాన గ్రిడ్‌కు అనుసంధానించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఇందులో 11 గిగావాట్ల సౌర విద్యుత్, 7 గిగావాట్ల పంప్డ్ స్టోరేజ్ ప్రాజెక్టుల ద్వారా ఉత్పత్తి అయ్యే విద్యుత్ ఉంటుందని వివరించారు. ఈ కారిడార్ కోసం రాష్ట్రవ్యాప్తంగా 2,261 కిలోమీటర్ల మేర కొత్త ట్రాన్స్‌మిషన్ లైన్లు వేయనున్నట్లు వెల్లడించారు. దీంతో పాటు, 9,500 మెగావాట్ల సామర్థ్యంతో ముదిగుబ్బ, తలుపుల, రామాయపట్నం, పోరుమామిళ్ల, కొవ్వాక ప్రాంతాల్లో ఐదు భారీ పూలింగ్ స్టేషన్లను నిర్మించనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ, రాష్ట్రంలో 160 గిగావాట్ల గ్రీన్ ఎనర్జీ ఉత్పత్తిని లక్ష్యంగా నిర్దేశించుకున్నామని, దానికి అనుగుణంగా నెట్‌వర్క్‌ను అభివృద్ధి చేయాలని సూచించారు. ఈ కారిడార్ పూర్తయితే రాష్ట్రంలో ఏర్పాటయ్యే డేటా సెంటర్లకు నిరంతరాయ విద్యుత్ సరఫరా సాధ్యమవుతుందని, తద్వారా భారీ పెట్టుబడులు వస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ ప్రాజెక్టును కాలపరిమితితో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.

పీఎం సూర్యఘర్ అమలులో వేగం పెంచాలి

ప్రధానమంత్రి సూర్యఘర్ పథకం అమలులో ఏపీ ప్రస్తుతం దేశంలో నాలుగో స్థానంలో ఉందని, అగ్రస్థానానికి చేరేలా అధికారులు కృషి చేయాలని సీఎం ఆదేశించారు. ఎస్సీ, ఎస్టీ వర్గాలకు చెందిన 1,35,821 ఇళ్లకు సోలార్ ప్యానెళ్లు అమర్చామని, మిగిలిన వాటిని ఆగస్టు నెలాఖరులోగా పూర్తి చేయాలని స్పష్టం చేశారు. బీసీ వర్గాలకు రూ.20 వేల సబ్సిడీతో 10 లక్షల ఇళ్లపై సోలార్ ప్యానెళ్లు బిగించే లక్ష్యాన్ని కూడా త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ భవనాలపై 200 మెగావాట్ల సామర్థ్యంతో సోలార్ ప్యానెళ్లు ఏర్పాటు చేసే పనులు వేగవంతం చేయాలన్నారు. రెస్కో మోడల్‌లో, నెట్ మీటరింగ్ విధానంలో ఈ ప్రక్రియ చేపట్టనున్నట్లు అధికారులు తెలిపారు. పైలట్ ప్రాజెక్టు కింద చిత్తూరు జిల్లాలోని 78 గురుకుల పాఠశాలలను ఎంపిక చేసినట్లు చెప్పారు. అలాగే, 2,898 హాస్టళ్లు, స్కూళ్లలో 'నెట్ జీరో' విధానంలో సోలార్ ప్యానెళ్లు ఏర్పాటు చేయనున్నట్లు వివరించారు.

సాంకేతికతతో విద్యుత్ నష్టాలకు చెక్

దేశంలోనే తొలిసారిగా స్టాన్‌ఫోర్డ్ యూనివర్సిటీకి చెందిన 'ప్రవాహ్' సంస్థ సహకారంతో, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ల్యాబ్ ద్వారా 'డిజిటల్ ట్విన్ గ్రిడ్' రూపొందిస్తున్నామని అధికారులు సీఎంకు వివరించారు. ఏపీఈపీడీసీఎల్ పరిధిలో విద్యుత్ సాంకేతిక నష్టాలను తగ్గించేందుకు ఇది ఎంతగానో దోహదపడుతుందని తెలిపారు. మరోవైపు, రాష్ట్రంలో 131 ప్రాంతాల్లో 577 ఈవీ ఛార్జింగ్ స్టేషన్ల ఏర్పాటు ప్రక్రియను ప్రారంభించినట్లు వెల్లడించారు. వచ్చే ఆరు నెలల్లో రాష్ట్రంలో గరిష్ఠ విద్యుత్ డిమాండ్ 12,226 మెగావాట్లకు చేరే అవకాశం ఉందని అధికారులు అంచనా వేశారు. ఈ ఏడాది మే 21న రాష్ట్రంలో అత్యధికంగా 15,016 మెగావాట్ల గరిష్ఠ డిమాండ్ నమోదైందని గుర్తుచేశారు.

సీఎంతో వరల్డ్ ఎకనమిక్ ఫోరం బృందం భేటీ

సమీక్ష అనంతరం ముఖ్యమంత్రి చంద్రబాబుతో వరల్డ్ ఎకనమిక్ ఫోరం (డబ్ల్యూఈఎఫ్) ప్రతినిధుల బృందం భేటీ అయింది. ఆంధ్రప్రదేశ్‌లో ఏర్పాటు చేసిన దేశంలోనే తొలి థీమాటిక్ 'సెంటర్ ఫర్ ఫోర్త్ ఇండస్ట్రియల్ రెవల్యూషన్' (జ4×=) కార్యాచరణపై చర్చించారు. గ్రీన్ ఎనర్జీ, ఎనర్జీ ట్రాన్సిషన్, సైబర్ రెసిలియెన్స్ వంటి అంశాలపై ఈ కేంద్రం అధ్యయనం చేయనుంది. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ, రాష్ట్రాన్ని గ్రీన్ ఎనర్జీ, డిజిటల్ ట్రాన్స్‌ఫర్మేషన్ రంగాల్లో ప్రపంచ స్థాయి కేంద్రంగా తీర్చిదిద్దాలని సూచించారు. విశాఖ డేటా సెంటర్ కారిడార్, గ్రీన్ హైడ్రోజన్ పెట్టుబడులను జ4×= కార్యాచరణతో అనుసంధానం చేయాలని, ఫలితాలు సాధించేలా పనిచేయాలని ఆదేశించారు. వచ్చే దావోస్ సదస్సు నాటికి ఏపీ సాధించిన పురోగతిని ప్రపంచానికి చాటిచెప్పే స్థాయికి ఎదగాలని దిశానిర్దేశం చేశారు. ఈ సమావేశాల్లో మంత్రి గొట్టిపాటి రవికుమార్, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరభ్ కుమార్ ప్రసాద్, విద్యుత్ శాఖ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## ఎంఐజీ,ఎల్ఐజీ ఫ్లాట్లు నిర్మించేందుకు
# సర్కార్ గ్రీన్‌సిగ్నల్

**మొదటి పేజీ రువాయి**

నిర్మించేందుకు హౌసింగ్ బోర్డుకు ప్రభుత్వం అనుమతినిచ్చింది. అల్పాదాయ వర్గాలకు 70 వేలు, మధ్యతరగతి ప్రజలకు 30 వేల ఫ్లాట్లు నిర్మిస్తారు.

**హౌసింగ్ బోర్డు సొంత నిధులతో నిర్మాణం**

పైలట్ ప్రాజెక్టులో భాగంగా 12 వేల ఫ్లాట్ల నిర్మాణానికి ప్రభుత్వం పచ్చజెండా ఊపింది. హౌసింగ్ బోర్డు, దిల్, రాజీవ్ స్వగృహ, ప్రభుత్వ భూముల్లో ప్రధానమంత్రి ఆవాస్ యోజనకు అనుగుణంగా ఈ ప్రాజెక్టులను చేపట్టనుంది. ప్రభుత్వ బడ్జెట్‌తో సంబంధం లేకుండా హౌసింగ్ బోర్డు సొంత నిధులతోనే ఈ ప్రాజెక్టులు చేపట్టనుంది. ఎల్ఐజీ యూనిట్లలో భూమిని లబ్ధిదారులకు ఉచితంగా కేటాయిస్తారు. నిర్మాణ ఖర్చులో రూ. 5 లక్షల సబ్సిడీ ఇస్తారు.

ప్రాజెక్టు వివరాలు త్వరలోహౌసింగ్ కమిషనర్, క్యూర్ పరిధిలోని జిల్లా కలెక్టర్లు ఈ ప్రాజెక్టుల కోసం భూములు ఎంపిక చేసి టైటిల్ వివాదాలు, ఈసీ, రోడ్డ సదుపాయం వంటివి ముందుగానే క్షుణ్ణంగా పరిశీలించి కేటాయించాలని ప్రభుత్వం స్పష్టం చేసింది. సర్వే, నోటిఫికేషన్ల జారీ, విధివిధానాల ఖరారు వంటి అధికారాలను హౌసింగ్ బోర్డు వీసీకి ప్రభుత్వం అప్పగించింది. డబల్ బెడ్ రూం ఇళ్ల జీవోకు అనుగుణంగా టెండర్లు, ప్రొక్యూర్‌మెంట్ చేపట్టవచ్చని తెలిపింది. ఇటీవల మంత్రివర్గం తీర్మానం మేరకు గృహ నిర్మాణ శాఖ కార్యదర్శి వీపీ గౌతమ్ ఉత్తర్వులు జారీ చేశారు. ప్రాజెక్టుల పూర్తి వివరాలను హౌసింగ్ బోర్డు త్వరలో ప్రకటించనుంది.

# బిల్లులు ఇవ్వకుండా కాలయాపన చేస్తున్న మదర్ డైరీ యాజమాన్యం

**క్షేత్రస్థాయిలో రైతులకు ఒక్క రూపాయి కూడా అందలేదని పాడి రైతుల ఆగ్రహం....**
**రాత్రి పగలు కష్టపడి "అప్పులు తెచ్చి" పశువులను పోషిస్తూ డైరీకి పాలు పోస్తున్నాం ...**
**చిల్లింగ్ సెంటర్ ముట్టడి, గేటుకు తాళం వేసి రైతుల నిరసన...**

హైదరాబాద్ పల్స్ న్యూస్, మే 29, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి : మదర్ డైరీ యాజమాన్యం పెండింగ్ బిల్లులు విడుదల చేశామని "గొప్పలు చెప్పుకోవడం కోసంమే తప్ప" క్షేత్రస్థాయిలో రైతులకు ఒక్క రూపాయి కూడా అందలేదని ఆగ్రహం వ్యక్తం చేస్తూ శుక్రవారం రాజపేట మదర్ డైరీ చిల్లింగ్ సెంటర్ వద్ద రైతులు తీవ్ర నిరసన వ్యక్తం చేశారు. పాడి రైతులు చిల్లింగ్ సెంటర్ ప్రధాన గేటుకు తాళం వేసి, యాజమాన్యానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ?7 బిల్లుల బకాయిలు వెంటనే చెల్లించాలని, ఇంకా రావాల్సిన 7 బిల్లులను వెంటనే విడుదల చేయాలన్నారు. వడ్డీతో సహా చెల్లించాలన్నారు. నెలల తరబడి బిల్లులు ఆపేసి రైతులను ఇబ్బంది పెట్టినందుకు గాను, ఆ బకాయిలను వడ్డీతో సహా చెల్లించాల్సిందేనని డిమాండ్ చేశారు. ?ప్రకటనలకే పరిమితం కాకుండా రైతులకు బకాయి బిల్లులు ఇవ్వాలన్నారు. రాత్రి పగలు కష్టపడి " అప్పులు తెచ్చి" పశువులను పోషిస్తూ డైరీకి పాలు పోస్తుంటే... బిల్లులు ఇవ్వకుండా కాలయాపన... చేస్తున్నారని, అప్పులకు వడ్డీలు కట్టకుండా ఇబ్బందులు పడుతున్నట్లు రైతులు చెప్పారు. అధికారులు స్పందించి తక్షణమే బకాయిలు చెల్లించకపోతే, రాబోయే రోజుల్లో ఆందోళనను ఉధృతం చేస్తామని, డైరీ పరిధిలోని మిగతా గ్రామాల్లోని రైతులను కూడా ఏకం చేసి పెద్ద ఎత్తున ధర్నాలు చేస్తామని పాముకుంట గ్రామ పాడి రైతులు హెచ్చరించారు



# పవర్ లూమ్ నేత కార్మికుల సమ్మెకు సిపిఐ సంఘీభావం....



**హైదరాబాద్ పల్స్ న్యూస్, మే 29, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి :** రాజపేట మండలం రఘునాధపురం, భావన రుషి పవర్ లూమ్ చేనేత కార్మికుల సమ్మె శుక్రవారం 8వ రోజుకు చేరుకుంది, యజమానుల నుండి ఎలాంటి స్పందన లేకపోవడంతో భావన రుషి చేనేత కార్మికులు దీక్ష శిబిరం వద్ద వంటా వార్పు చేసి నిరసన వ్యక్తం చేశారు. సమ్మెకు సంఘీభావం తెలపడానికి సిపిఐ నాయకులు చిక్క వెంకటేశం పాల్గొని మాట్లాడారు. ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి ధరలు పెంచాల్సి ఉన్న యాజమాన్యాలు నిర్లక్ష్యం చేస్తున్నాయని విమర్శించారు. వారం రోజులుగా సమ్మె జరుగుతున్న యాజమాన్యాలు స్పందించకపోవడం బాధాకరమన్నారు. రోజు పని చేస్తే గాని పూట గడవని చేనేత కార్మికులు వారం రోజులుగా సమ్మె చేస్తున్న నేత కార్మికులకు, గత ఆరు సంవత్సరాలుగా కూలి రేట్లు పెంచకపోవడం విడ్డూరమని గత ఆరు సంవత్సరాలలో నిత్యవసర సరుకులు రోజు రోజుకి పెరుగుతున్న నేపథ్యంలో కార్మికులు చేస్తున్న పనికి ప్రతిఫలం మాత్రం శూన్యంగా మారిందన్నారు. ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి ధరలు పెంచాల్సిన యాజమాన్యాలు పట్టించుకోవడం లేదని అన్నారు, యాజమాన్యాలు స్పష్టత ఇవ్వకపోవడం చాలా బాధాకరమన్నారు. నిత్యవసర సరుకులతో పాటు పెట్రోల్ డీజిల్ ధరలు కూడా రెండింతలు అయ్యాయని ఇప్పటికైనా యాజమాన్యాలు నేత కార్మికుల సమస్యను మానవత దృక్పథంతో అర్థం చేసుకొని కూలి రేట్ల ధరలు వెంటనే పెంచాలని డిమాండ్ చేశారు. సమ్మెలో పాల్గొని భావన రుషి కార్మిక సంఘానికి సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు రచ్చ నర్సింహులు, గ్రామ శాఖ సిపిఐ కార్యకర్తలు గ్రామ కార్యదర్శి పాల్గొన్నారు.

# పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే డా. సంజీవరెడ్డి

**హైదరాబాద్ పల్స్ న్యూస్, మే 29, నారాయణఖేడ్ :** నారాయణఖేడ్ మండల పరిధిలోని లింగాపూర్ గ్రామంలో ఈరోజు నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి విస్తృతంగా పర్యటించారు. గ్రామంలో నూతనంగా నిర్మించిన సిసి (సీసీ) రోడ్డును ఘనంగా ప్రారంభించారు. అనంతరం గ్రామంలో చేపట్టనున్న పలు ఇతర అభివృద్ధి కార్యక్రమాలకు ఆయన స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి మాట్లాడుతూ... నారాయణఖేడ్ నియోజకవర్గంలోని ప్రతి గ్రామాన్ని అన్ని రంగాల్లో ముందంజలో నిలపడమే తమ ప్రభుత్వ ధ్యేయమని స్పష్టం చేశారు. గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతుల కల్పనకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నామని, అందులో భాగంగానే లింగాపూర్ గ్రామంలో సిసి రోడ్ల నిర్మాణం మరియు ఇతర అభివృద్ధి పనులను వేగవంతం చేశామని తెలిపారు. గత ప్రభుత్వాల నిర్లక్ష్యం వల్ల వెనుకబడిన గ్రామాలను ఇప్పుడు ప్రణాళికాబద్ధంగా అభివృద్ధి బాటలో నడిపిస్తున్నామని ఆయన పేర్కొన్నారు. ప్రజలకు తాగునీరు, రవాణా సౌకర్యాలు, మెరుగైన విద్యుత్ సరఫరా అందించేందుకు నిరంతరం కృషి చేస్తున్నామని వివరించారు. రాబోయే రోజుల్లో లింగాపూర్ గ్రామానికి మరిన్ని నిధులు మంజూరు చేసి,అభివృద్ధి చేస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ రుక్మిణి హనుమండ్లు,గ్రామ పంచాయతీ పాలకవర్గం,తాహిర్ అలీ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు,పండరి రెడ్డి మాజీ ఎంపీటీసీ,కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు,మండల



పరిధిలోని వివిధ శాఖల అధికారులు, సంజీవులు, గోస్కే సురేష్ సర్పంచ్లు,స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, గ్రామ పెద్దలు మరియు పెద్ద సంఖ్యలో గ్రామ ప్రజలు, మహిళలు పాల్గొన్నారు.

# సంక్షేమ పథకాలకు 'ఈ-రూపాయి', సబ్సిడీలపై ఆర్‌బీఐ సంచలన ఆర్డర్!

**హైదరాబాద్ పల్స్ న్యూస్, మే 29, సెంట్రల్ బ్యూరో:**
మనం వాడుతున్న నోట్లు, నాణేల స్థానంలో తీసుకొచ్చిన 'డిజిటల్ రూపాయి' (ఈ-రూపాయి) వాడకాన్ని మరింత విస్తృతం చేసేందుకు భారతీయ రిజర్వ్ బ్యాంక్ (ఆర్‌బీఐ) సరికొత్త వ్యూహాలతో ముందుకెళ్తోంది. సాధారణ ప్రజల్లో దీని వాడకం కొంత తగ్గినప్పటికీ, ప్రభుత్వ సంక్షేమ పథకాలు, సబ్సిడీల పంపిణీతో పాటు విదేశీ లావాదేవీల్లో (సరిహద్దుల ఆవలి చెల్లింపులు) డిజిటల్ రూపాయిని పెద్ద ఎత్తున ఉపయోగించాలని నిర్ణయించింది. ఈ మేరకు ఆర్‌బీఐ తన తాజా వార్షిక నివేదిక (2025-26)లో కీలక ప్రణాళికలను వెల్లడించింది.ప్రభుత్వ నిధులు దుర్వినియోగం కాకుండా, నేరుగా లబ్ధిదారులకే చేరేలా చూసేందుకు డిజిటల్ రూపాయి టెక్నాలజీ అద్భుతంగా పనిచేస్తోందని ఆర్‌బీఐ పేర్కొంది. ఇప్పటికే గుజరాత్, పుదుచ్చేరి, చండీగఢ్‌లలో ఆహార సబ్సిడీల పంపిణీ కోసం నిర్వహించిన పైలట్ ప్రాజెక్టులు సూపర్ సక్సెస్ అయ్యాయి. అనేక ప్రభుత్వ సంస్థలు ఈ టెక్నాలజీని ఉపయోగించి డైరెక్ట్ బెనిఫిట్ ట్రాన్స్‌ఫర్ (డీబీటీ) పథకాల్లో ప్రయోగాలు ప్రారంభించాయి. దీనివల్ల ప్రభుత్వం ఏ పని కోసం అయితే డబ్బులు ఇస్తుందో, లబ్ధిదారులు వాటిని ఆ పని కోసమే వాడేలా (ప్రోగ్రామబిలిటీ ఫీచర్) నియంత్రించే అవకాశం ఉంటుంది.




**రిటైల్ మార్కెట్‌లో తగ్గిన క్రేజ్..**

ఒకవైపు ఆర్‌బీఐ డిజిటల్ రూపాయిని విస్తరిస్తున్నప్పటికీ, రిటైల్ మార్కెట్‌లో సాధారణ ప్రజల వాడకం మాత్రం గతంతో పోలిస్తే తగ్గడం గమనార్హం. గత ఏడాది మార్చి నాటికి రూ.10.16 బిలియన్లుగా ఉన్న ఈ-రూపాయి చలామణి.. ఈ ఏడాది మార్చి 31, 2026 నాటికి రూ.7.71 బిలియన్లకు పడిపోయింది. దేశంలో ప్రస్తుతం కనీసం 10 రకాల డిజిటల్ రూపాయి పైలట్ ప్రాజెక్టులు నడుస్తున్నప్పటికీ, సాధారణ లావాదేవీల్లో దీని జోరు కాస్త తగ్గింది. అయినా సరే, లాంగ్ రన్‌లో డిజిటల్ కరెన్సీకి ఉన్న డిమాండ్ దృష్ట్యా ఆర్‌బీఐ దీనిపై ప్రత్యేక దృష్టి పెట్టింది.

**ఇక అంతర్జాతీయంగా ఈ-రూపాయి హవా!**

భారతీయులు విదేశాలకు సులభంగా, తక్కువ ఖర్చుతో డబ్బులు పంపుకునేలా ఆర్‌బీఐ అంతర్జాతీయ ఒప్పందాలను కుదుర్చుకుంటోంది. ఇందులో భాగంగా సింగపూర్ ద్రవ్య అథారిటీతో డిజిటల్ ఆస్తుల ఒప్పందంపై సంతకాలు చేసింది. అటు సింగపూర్, ఇటు యూఏఈ (యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్) దేశాలతో డిజిటల్ కరెన్సీ పైలట్ ప్రాజెక్టులపై చర్చలు నడుస్తున్నాయి. అంతర్జాతీయ బ్యాంకింగ్ వ్యవహారాలను చూసే 'బ్యాంక్ ఫర్ ఇంటర్నేషనల్ సెటిల్‌మెంట్స్' నేతృత్వంలోని బహుపాక్షిక కార్యక్రమాల్లో కూడా ఆర్‌బీఐ చురుగ్గా పాల్గొంటోంది.

**దేశీయ బ్యాంకుల కోసం ప్రత్యేక 'క్లౌడ్ సేవల' విప్లవం**

సాంకేతిక పరిజ్ఞానంలో గ్లోబల్ సెంట్రల్ బ్యాంకులకు గట్టి పోటీ ఇస్తూ ఆర్‌బీఐ మరో సంచలన అడుగు వేసింది. మన దేశంలోని ఆర్థిక సంస్థల (బ్యాంకుల) డేటా భద్రత కోసం సొంతంగా 'ఇండియన్ ఫైనాన్షియల్ సెక్టార్ క్లౌడ్ ప్లాట్‌ఫామ్'ను తీసుకువచ్చింది. ప్రపంచంలోని ఏ సెంట్రల్ బ్యాంక్ కూడా ఇప్పటివరకు ఇలాంటి చొరవ తీసుకోలేదు. ప్రస్తుతం తొమ్మిది మంది వినియోగదారులతో ఇది 'బీటా మోడ్' (టెస్టింగ్ స్టేజ్)లో రన్ అవుతోంది. మొదటి దశలో ప్రాథమిక సేవలు, రెండో దశలో మరిన్ని అధునాతన సేవలతో ఈ క్లౌడ్ ప్రాజెక్ట్ పనులు శరవేగంగా సాగుతున్నాయని ఆర్‌బీఐ స్పష్టం చేసింది.

# పింఛనుదారులు రోడ్డుపై బైఠాయించి నిరసన...

**సకాలంలో పింఛన్లను ఇవ్వడం లేదని ఆవేదన...**



**హైదరాబాద్ పల్స్ న్యూస్, మే 29, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి :** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం కొలనుపాక గ్రామంలోని ఆలేరు - సిద్దిపేట రోడ్డుపై సకాలంలో పింఛన్లు ఇవ్వడం లేదని పించను దారులు రోడ్డుపై బైఠాయించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా గుజ్జ కృష్ణమూర్తి మాట్లాడుతూ... ప్రతినెల పింఛను తీసుకోవాలంటే చాలా ఇబ్బందులు పడుతున్నామని ప్రతి నెల 20 తారీకు లోపల పించన్ ఇవ్వాలని, వృద్ధులకు 2016, వికలాంగులకు 4016లు ఇవ్వవలసి ఉండగా వృద్ధులకు 2000, వికలాంగులకు 4000 రూపాయలు ఇస్తున్నారు.ఆ పైన 16 రూపాయలు కూడా ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. గ్రామంలో సుమారు 1300 మంది పింఛనుదారులు ఉన్నారని ఈ గ్రామానికి ప్రత్యేకంగా పింఛన్ ఇచ్చేందుకు ఇద్దరు అధికారులను కేటాయించాలని వారు సంబంధిత అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో వృద్ధులు, వికలాంగులు, ఒంటరి మహిళలు, తదితరులు పాల్గొన్నారు

# జర్నలిస్టు పై దాడి చేసిన ఉపాధ్యాయుడిపై చర్యలు తీసుకోవాలని ఎస్పీకి ఫిర్యాదు



**హైదరాబాద్ పల్స్ న్యూస్, మే 29, నారాయణ ఖేడ్ :**
మనూర్ మండల పరిధిలోని అతిమ్యాల్ ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయుడు మహేశ్ కుమార్‌పై చర్యలు తీసుకోవాలని కోరుతూ దళిత జర్నలిస్టు ఫోరం నాయకులు సంగారెడ్డి ఎస్పీకి ఫిర్యాదు చేశారు. వార్త సేకరణకు వెళ్లిన రిపోర్టర్ రాములుపై మార్చి 17న ఉపాధ్యాయుడు దాడి చేశారని ఆరోపించారు. ఈ ఘటనలో సహకరించిన గ్రామస్థులపైనా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.శుక్రవారం సంగారెడ్డి ఎస్పీ కార్యాలయంలో ఎస్పీ పరితోష్ పంకజ్‌కు ఉమ్మడి మెదక్ జిల్లా దళిత జర్నలిస్టు ఫోరం అధ్యక్షుడు రాపాక విజయరాజు వినతిపత్రం అందజేశారు. జర్నలిస్టులపై దాడులు ఆందోళన కలిగిస్తున్నాయని, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. వారి వెంట తెలంగాణ ఆల్ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు దత్తు రెడ్డి, జర్నలిస్టు సాయిలు ఉన్నారు.

# విద్యుత్ షాక్‌తో మృతి చెందిన ఎర్రయ్య కుటుంబానికి ఆర్థిక సాయం



**హైదరాబాద్ పల్స్, మే 29, మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి:**
డోర్నకల్ మండలం బూరుగుపాడు గ్రామానికి చెందిన చెరుకుపల్లి ఎర్రయ్య ఈ నెల 20వ తేదీన విద్యుత్ షాక్‌కు గురై మృతి చెందిన విషయం తెలిసిందే. ఈ ఘటనతో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. బాధిత కుటుంబాన్ని ఆదుకునేందుకు గ్రామంలోని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, సీపీఎం పార్టీ కార్యకర్తలు తమవంతు సహాయ సహకారాలు శుక్రవారం అందించారు. ఈ సందర్భంగా కోలేటి రవీందర్ రూ.3,000, వంకాయలపాటి రామారావు రూ.1,500, గ్రామ కార్యదర్శి రమాదేవి రూ.1,000, దబ్బా శీను రూ.1,000, సోమనబోయిన నరసింహారావు రూ.1,000, నీలం కృష్ణ రూ.1,000 ఆర్థిక సహాయం అందజేశారు. అలాగే సీపీఎం పార్టీ కార్యకర్తలు అన్నెగాని శ్రీనివాస్ రూ.1,000, కొత్త శ్రీనివాస్ (కిరాణం షాప్) రూ.1,000, కాటిని శ్రీనివాస్ రూ.1,000, నందిగామ రామ్‌రెడ్డి రూ.1,000, నందిగామ భిక్షం రెడ్డి రూ.1,000, చిలుకోడు మెడికల్ షాప్ సురేష్ రూ.1,000, కొలిపాక విజయ్ రూ.1,000, కొత్త లక్ష్మణ్ రూ.1,000, కొత్త సత్తయ్య రూ.1,000, బడేటి వీరన్న రూ.1,000, కానూరు ప్రసాద్‌రావు రూ.500, మద్ది రంగయ్య రూ.500, కొత్త రంగయ్య రూ.500 చొప్పున సహాయం అందించారు. అందరూ కలిసి బాధిత కుటుంబానికి తమవంతు ఆర్థిక సాయం అందజేసి మానవత్వాన్ని చాటుకున్నారు. గ్రామ ప్రజలు వారి సేవాభావాన్ని అభినందించారు

# చల్లూరులో దుర్గామాత ఉత్సవాలకు పలువురికి ఆహ్వానం



**హైదరాబాద్ పల్స్ న్యూస్, మే 29, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి :** రాజపేట మండలం చల్లూరు గ్రామంలో శని, ఆదివారాల్లో దుర్గామాత పండుగ ఉత్సవాలు జరగనున్నట్లు సర్పంచ్ భీమగాని రూప బాలనరసయ్య గౌడ్, ఉపసర్పంచ్ బొంత సుధాకర్, కమిటీ సభ్యులు, ప్రజలు తెలిపారు. శుక్రవారం ఈ సందర్భంగా ఆహ్వాన పత్రికలను పలువురు ప్రముఖులకు అందజేసి కార్యక్రమంలో పాల్గొనాలని అమ్మవారి ఆశీస్సులు పొందాలని తెలిపారు. 30వ, తేదీ శనివారం సామూహిక బోనాలు, 31 వ, తేదీ ఆదివారం సామూహిక వన భోజనాలు కార్యక్రమాలు ఉంటాయని తెలిపారు. మండల పరిషత్ కార్యాలయంలోని సూపరిండెంట్ అల్లం ఇన్నారెడ్డి తోపాటు పలువురికి ఆహ్వాన పత్రికలు అందజేసి ఈ కార్యక్రమానికి వచ్చి అమ్మవారి ఆశీస్సులు పొందాలని కోరారు.

# ఎమ్మెల్యే బీర్ల సహకారంతో జనార్ధన్ కు పెన్షన్ మంజూరు....

**వెల్లడించిన సర్పంచ్ భీమగాని రూప బాలనరసయ్య గౌడ్**



**హైదరాబాద్ పల్స్ న్యూస్, మే 29, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి :** రాజపేట మండలం చల్లూరు గ్రామానికి చెందిన జనార్ధన్ కు సర్పంచ్ భీమగాని రూప బాలనరసయ్య గౌడ్ పెన్షన్ మంజూరి చేయించారు. వివిధ దినపత్రికలలో వచ్చిన కథనం ప్రకారం స్పందించిన సర్పంచ్ రూప బాలనరసయ్య జనార్ధన్ ఆరోగ్య ఆర్థిక పరిస్థితిని జిల్లా కలెక్టర్, ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య దృష్టికి తీసుకెళ్లి ప్రత్యేక శ్రద్ధ వహించి పెన్షన్ మంజూరు చేయించారు. ఈ విషయాన్ని స్వయంగా సర్పంచ్ రూప బాలనరసయ్య జనార్ధన్ ఇంటికి వెళ్లి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని పెన్షన్ మంజూరు అయినట్లు ఆందోళన చెందొద్దని మానసిక ధైర్యాన్ని అందించారు. సర్పంచ్ చేసిన కృషిని గ్రామస్తులు అభినందించారు.

# జీనియస్ వరల్డ్ రికార్డు సాధించిన మోక్షిత్

- గత ఏడాది గిన్నిస్ బుక్ లో చోటు సంపాదించిన మోక్షిత్
- ఏకకాల పియానో సంగీత ప్రదర్శనలో పాల్గొని వరల్డ్ రికార్డులో భాగస్వామ్యం
- వరల్డ్ రికార్డు సాధనలో ప్రత్యేకశైలి అనుసరించిన మోక్షిత్



**హైదరాబాద్ పల్స్ న్యూస్, మే 29, భద్రాద్రి జిల్లా ప్రతినిధి :** వెంకటాపురం గ్రామానికి చెందిన బాలుడు శెట్టి మోక్షిత్ రిషి నిహార్ అరుదైన ప్రతిభను చాటుతూ జీనియస్ వరల్డ్ రికార్డ్ లో చోటు సంపాదించారు. తొమ్మిదవ తరగతి చదువుతున్న మోక్షిత్ సంగీత రంగంలో ప్రతిభను చాటుతూ ప్రత్యేక గుర్తింపు పొందాడు. వెంకటాపురం గ్రామానికి చెందిన జర్నలిస్ట్ గోపి - మేరీ దంపతుల ద్వితీయ కుమారుడు ఫిబ్రవరిలో హైదరాబాదులో నిర్వహించిన భారీ సంగీత ప్రదర్శన వివిధ దేశాలకు చెందిన సంగీత కళాకారులు 2000 మంది భాగస్వామ్యం కావడం జరగగా ఈ బహుత్కర కార్యక్రమం వరల్డ్ రికార్డులో చోటు సంపాదించింది. మోక్షిత్ ఈ సంగీత కార్యక్రమం లో ప్రతిభచాటగా ఇంటర్నేషనల్ మ్యూజిక్ స్కూల్ అధినేత అగస్టీన్ దండంగి చేతులు మీదుగా వరల్డ్ రికార్డ్ ప్రతిభాపత్రాన్ని అందుకున్నారు. గురువారం హైదరాబాద్ గచ్చిబౌలిలో జరిగిన కార్యక్రమంలో ఈ ప్రతిభ పత్రాన్ని అందుకోవడం అలాగే ఈ బాలుడు గత ఏడాది గిన్నిస్ బుక్ లో చోటు సంపాదించడం ఇటువంటి పలు రికార్డుల్లో చోటు సంపాదించడం విశేషం.ఈ చిన్న వయసులోనే అద్భుతమైనటువంటి ప్రతిభతో సాగుతున్న ఈ బాలుడికి ఉపాధ్యాయులు గ్రామస్తులు నాయకులు ప్రశంసలు కురిపిస్తూ రాబోయే కాలంలో గొప్ప స్థాయిలో ఉండాలని ఆశీర్వదించారు.

# పెంచిన డీజిల్ పెట్రోల్ ధరలు తగ్గించాలి



**హైదరాబాద్ పల్స్ న్యూస్, మే 29, నారాయణ ఖేడ్ :** ఈ సందర్భంగా సిఐటియు నారాయణఖేడ్ డివిజన్ కార్యదర్శి నల్లవల్లి రమేష్ మాట్లాడుతూ పెంచిన పెట్రోల్ డీజిల్ ధరలు తగ్గించాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పెట్రోల్ డీజిల్ లను జీఎస్టీ లో కలిపితే ప్రజల మీద భారం పడకుండా లీటర్కు 80 లోపే వస్తుందని ఎందుకు జిఎస్టి లో కలపడం లేదని ప్రభుత్వాలను ప్రశ్నించారు రోజు ధరలు పెరగడంతో ఆటో కార్మికులు ఆటోలు నడపలేని పరిస్థితి ఉందన్నారు ఉదయం నాలుగు గంటలకు ఆటో లైన్ కోసం అడ్డ మీద పెడితే లైన్ వస్తుందో లేదో లైన్ వస్తే ఆటో నిండుతదో లేదో భయంతో కాలం గడుపుతున్నారని అన్నారు. దీంతో ఆటో కార్మికుల కుటుంబాలు గడవని పరిస్థితి ఉందన్నారు. రోజువారీగా ప్రైవేటు ఉద్యోగం చేస్తున్న వారు కొన్ని కిలోమీటర్ల దూరం ప్రయాణం చేయాలి. దీంతో చిన్న జీతం కోసం పని చేస్తున్నవారు పెట్రోల్ ధరలతో ఇబ్బందులు పడుతూ కుటుంబ పోషణకు భారమైతుందని వారు ఆవేదన ఇప్పటికైనా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పెంచిన పెట్రోల్ డీజిల్ ధరలు తగ్గించి ప్రజల మీద భారం లేకుండా చూడాలని అన్నారు. సంవత్సరానికి ఆటో కార్మికులకు 12000 ఇస్తామని ప్రభుత్వం ఆమె ఇచ్చింది ఇచ్చిన హామీ ప్రకారం కాకుండా 50 వేల రూపాయలు సంవత్సరానికి ఇవ్వాలని అన్నారు లేనియెడల ప్రజలను కార్మికులను ఐక్యం చేసి హామీ నెరవేర్చే విధంగా జరిగిన పెట్రోల్ డీజిల్ ధరలు తగ్గేవరకు పోరాటాలు చేస్తామని అన్నారు

# నకిలీ విత్తనాలపై ఉక్కుపాదం

**రైతులను మోసం చేస్తే కఠిన చర్యలు తప్పవు**

**డోర్నకల్ సీఐ చంద్రమౌళి**



**హైదరాబాద్ పల్స్, మే 29, మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి:** డోర్నకల్ మండలం వేదిక అమ్మపాలెం గ్రామంలో వానాకాలం సాగు సీజన్‌ను పురస్కరించుకుని శుక్రవారం విత్తన డీలర్లతో అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో డోర్నకల్ సీఐ చంద్రమౌళి పాల్గొని రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని కీలక సూచనలు చేశారు. రైతులకు విక్రయించే ప్రతి విత్తనానికి తప్పనిసరిగా బిల్లు ఇవ్వాలని ఆయన స్పష్టం చేశారు. నకిలీ విత్తనాలు విక్రయించడం లేదా రైతులను మోసం చేసే చర్యలకు పాల్పడితే సంబంధిత డీలర్లపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రైతుల నష్టానికి కారణమయ్యే వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించబోమని తెలిపారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి అనిల్ కుమార్ మాట్లాడుతూ విత్తన డీలర్లు తమ లైసెన్సులు, స్టాక్ రిజిస్టర్లు, బిల్ బుక్కులు మరియు ఇతర రికార్డులను సక్రమంగా నిర్వహించాలని సూచించారు. రైతులకు నాణ్యమైన విత్తనాలు అందేలా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. ఇటీవల యాసంగి అనంతరం రైతులు పంట అవశేషాలను కాల్చడం వల్ల నేల సారం తగ్గడమే కాకుండా పర్యావరణానికి కూడా నష్టం జరుగుతోందని ఆయన తెలిపారు. ఈ అంశంపై రైతుల్లో అవగాహన కల్పించే కార్యక్రమాలు చేపడుతున్నామని చెప్పారు. అలాగే ఎరువుల కొనుగోలు ఫెర్టిలైజర్ బుకింగ్ యాప్ ద్వారానే చేయాలని రైతులకు సూచించాలని డీలర్లను కోరారు. నానో యూరియా వినియోగం వల్ల తక్కువ ఖర్చుతో అధిక ప్రయోజనం ఉంటుందని పేర్కొంటూ రైతులకు దీనిపై అవగాహన కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఈవోలు అవినాష్, చరణ్ తేజతో పాటు మండలంలోని పలువురు విత్తన డీలర్లు పాల్గొన్నారు.

# వివోఏ ల డిమాండ్ల సాధన కొరకై కొనసాగుతున్న రిలే దీక్షలు....

**- 12వ రోజుకు చేరిన వివోఏ ల దీక్షలు**

హైదరాబాద్ పల్స్ న్యూస్, మే 29, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి : ఆత్మకూరు(ఎం) లో వివోఏ లు తమ డిమాండ్ల సాధనకు ఉద్యమాన్ని ఉవ్వెత్తున నడిపిస్తున్నారు. మండల మహిళ సమాఖ్య కార్యాలయం ఎదుట వివోఏ లు చేస్తున్న రిలే నిరాహార దీక్షలు 12వ రోజు కొనసాగాయి. వివోలకు ఉద్యోగ భద్రత కల్పించాలని, వేతనాలు ఇరవై వేలు ఇవ్వాలని, ప్రమోషన్లు ఇవ్వాలనే డిమాండ్స్ తో ఈ దీక్షలు నడుస్తున్నాయి. ప్రభుత్వం, అధికారులు తక్షణమే వివోఏ ల న్యాయమైన డిమాండ్స్ ను పరిష్కారం చేయాలని కోరారు. ఈ దీక్షల్లో వివోఏ జేఏసి నాయకులు తుమ్మల సరితా, కడారి నిర్మల, బూడిద సుచరిత, ఉప్పల విజయ, మచ్చ సోమయ్య, తవిటి స్వప్న, నాగభూషణం, కొరకొప్పుల, వేముల నర్సింహ్మా, వేములకొండ శ్రీనివాస్, పోలేపాక భాగ్యమ్మ, ఎం.విజయలక్ష్మి, యాస మహేశ్వరి,కానుకుంట్ల శ్రీనివాస్, నామాల రాజు, మేడి రామ్ లక్ష్మణ్, పులుసాని సునీత, కాన్ రాజు నాగరాణి, మందుజు జయమ్మ, కాసాని ధనమ్మ తదితరులు పాల్గొన్నారు.



# అక్రమ క్రషర్ పై చర్యలు తీసుకోవాలని ప్రజల డిమాండ్

**హైదరాబాద్ పల్స్ న్యూస్, మే 29, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి :** రాజపేట మండలం చల్లూరు గ్రామ రెవెన్యూ పరిధిలోని 322 సర్వే నెంబర్ లోని వివాదాలకు కేంద్ర బిందువుగా మారిన క్రషర్ పనులు అక్రమంగా కొనసాగుతున్నట్లు స్థానిక రైతులు, ప్రజలు తెలిపారు. శుక్రవారం వారు వివరాలు తెలుపుతూ కుంటి సాకులతో అధికారుల అండదండలతో క్రషర్ నడుస్తున్నట్లు చెప్పారు. పూర్తి ఆధారాలతో సోమవారం గ్రీవెన్స్ లో ఫిర్యాదు చేయనున్నట్లు రైతులు, ప్రజలు చెప్పారు. స్థానిక అధికారుల అండదండలతోనే దొంగతనంగా క్రషర్ నడుస్తుందని ఆరోపించారు

# గాలివానకు దెబ్బతిన్న పురాతన ఆలయం



**హైదరాబాద్ పల్స్ న్యూస్, మే 29,కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి:**
కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ (టి) మండలంలో గురువారం సాయంత్రం విరుచుకుపడిన అకాల వర్షం, బలమైన ఈదురుగాలులు సుమారు 800 సంవత్సరాల చరిత్ర కలిగిన శ్రీ రామచరణ ఆంజనేయ స్వామి దేవాలయాన్ని తీవ్రంగా దెబ్బతీశాయి. దేవాదాయ శాఖ 'ధూప దీప నైవేద్య' పథకం పరిధిలోని ఈ ఆలయం పైకప్పు రేకులు గాలికి ఎగిరిపోగా, ప్రహరీ గోడ కుప్పకూలింది. దీంతో నిత్య పూజలకు, భక్తుల దర్శనానికి తీవ్ర అంతరాయం కలుగుతోందని అర్చకులు వాపోతున్నారు. కేవలం తాత్కాలిక మరమ్మతులకే పరిమితం కాకుండా, ఈ ఆలయ చారిత్రక ప్రాధాన్యతను గుర్తించి పూర్తిస్థాయి నూతన ఆలయ నిర్మాణానికి నిధులు కేటాయించాలని స్థానిక భక్తులు ప్రభుత్వ అధికారులు, ప్రజాప్రతినిధులు, దాతలను కోరుతున్నారు.

# గిరిజన సమస్యలపై గవర్నర్‌కు వినతి

**సిర్పూర్ ఎమ్మెల్యే హరీష్ బాబు.**



**హైదరాబాద్ పల్స్ న్యూస్, మే 29, కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి:**
కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కలెక్టరేట్‌కు వచ్చిన తెలంగాణ గవర్నర్ శివ ప్రతాప్ శుక్లాను సిర్పూర్ శాసనసభ్యుడు డా. పాల్వాయి హరీష్ బాబు కలిసి వినతిపత్రం సమర్పించారు. జిల్లాలోని గిరిజనులు ఎదుర్కొంటున్న సమస్యలను దృష్టికి తీసుకెళ్లారు.రాజ్యాంగంలోని 5వ షెడ్యూల్ ప్రకారం గిరిజన హక్కుల సంరక్షణ బాధ్యత గవర్నర్‌పై ఉందని గుర్తుచేశారు. మారుమూల గ్రామాలకు రోడ్డు సౌకర్యం లేక గర్భిణీ స్త్రీలు సకాలంలో ఆసుపత్రులకు చేరలేకపోతున్నారని వివరించారు. ట్రైబల్ సబ్ ప్లాన్ నిధులు దామాషా నిష్పత్తిలో వినియోగించడం, పెసా చట్టం పకడ్బందీగా అమలు చేయడం, గిరిజన ప్రాంతాల్లో మద్యం దుకాణాలు నిషేధించడం, లోక్ భవన్‌లో ట్రైబల్ సెల్ ఏర్పాటు చేయడం వంటి డిమాండ్లు ముందుంచారు. గవర్నర్ సానుకూలంగా స్పందించి తగు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

# బండ్రు శోభారాణితో గిరి ప్రదక్షణలో పాల్గొన్న ఇంజ మహేష్



**హైదరాబాద్ పల్స్ న్యూస్, మే 29, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి :** యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి జన్మ నక్షత్రమైన స్వాతి నక్షత్రం పురస్కరించుకొనిశుక్రవారం రోజు ఉదయం 5 గంటల 30 నిమిషాలకు, యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి పాదాల వద్ద ఆలయ ఈవో భవాని శంకర్, ఆధ్వర్యంలో నిర్వహించిన పూజలో పాల్గొని, తెలంగాణ రాష్ట్ర మహిళా కార్పొరేషన్ చైర్మన్ శ్రీమతి బండ్రు శోభారాణితో దళిత రత్న అవార్డు గ్రహీత, శ్రమశక్తి అవార్డు గ్రహీత, ఎంఈఎఫ్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు ఇంజ మహేష్ మాదిగ గిరిప్రదక్షిణలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది, వేలాది మంది భక్తులు పాల్గొన్నారు.

# ఎస్ఐ లింగారెడ్డి ఆధ్వర్యంలో పేకాట ఆడుతున్న 11 మంది అరెస్టు...




**హైదరాబాద్ పల్స్ న్యూస్, మే 29, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి :** పేకాట ఆడుతున్న వ్యక్తులను అరెస్టు చేసినట్లు ఎస్ఐ లింగారెడ్డి శుక్రవారం తెలిపారు. రాజపేట మండలం జాల గ్రామ శివారులో కొంతమంది వ్యక్తులు అక్రమంగా డబ్బులు సంపాదించాలనే ఉద్దేశంతో మూడు ముక్కల ఆట (పేకాట) ఆడుతున్నారని రాజపేట పోలీస్ వారికి సమాచారం రాగా వెంటనే రాజపేట పోలీస్ సిబ్బంది జాల గ్రామ శివారులోని కిష్టయ్య అనే వ్యక్తి భూమి వద్దకు వెళ్లగా అక్కడ దాదాపు 11 మంది కలిసి మూడు ముక్కల ఆట (పేకాట) ఆడుతున్నారన్నారు. చాకలి వెంకటేష్, గౌండ్ల యాద, సాంద్రా రవి, మాల్గా సతీష్, మేకల మోహన్, కీచుగారి ఎల్లయ్య, కురుమ హనుమంతు, ఏండ్లపల్లి గణేష్, ప్యానం సాయి కుమార్, జూపల్లి జయరాం, గౌటె భాస్కర్ ల నుండి ఒక సెట్ పేక ముక్కలు, 92,990 రూపాయలు, 9 మొబైల్స్, 2 వీలర్స్, రెండు ఫోర్ వీలర్లను, నెంబర్ ప్లేట్ లేని స్విఫ్ట్ కార్, పంచనామా నిర్వహించి పోలీస్ స్టేషన్ కు తరలించి దర్యాప్తు చేస్తున్నామన్నారు.

# జాతీయ తెలంగాణ మాల మహానాడు ఆధ్వర్యంలో ప్రతిభ కనబరిచిన విద్యార్థినికి సన్మానం



**హైదరాబాద్ పల్స్ న్యూస్, మే 29, కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి:** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కాగజ్ నగర్ పట్టణానికి చెందిన మల్లేపల్లి అంజలి కి జాతీయ తెలంగాణ మాల మహానాడు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఘన సన్మానం చేశారు. వివరాలలోకి వెళ్తే కాగజ్నగర్ పట్టణంలోని పెట్రోల్ పంప్ ఏరియా టీచర్స్ కాలనీ కి చెందిన మల్లేపల్లి అంజలి దళిత ముద్దుబిడ్డ వరంగల్ ఫాదర్ కొలంబో మెడికల్ కాలేజీలో కార్డియాలజీ (సివిటి) కోర్సు మొదటి సంవత్సరం ఫలితాలలో కాలేజి స్థాయిలో మొదటి ర్యాంకును అదేవిధంగా రాష్ట్రస్థాయిలో మూడో ర్యాంకును సాధించినందుకు గాను కొమురం భీం జిల్లా మాల మహానాడు జిల్లా కమిటీ సభ్యులు ఘనంగా సన్మానించడం జరిగింది. అనంతరం జిల్లా అధ్యక్షులు, పరస వెంకటేష్ , ప్రధాన కార్యదర్శి తౌటి తిరుపతి మాట్లాడుతూ మన కులంలో ప్రతిభ కనబరిచిన ప్రతి విద్యార్థిని విద్యార్థులకు సంఘం తరపున గుర్తింపు ఉంటుందని అదేవిధంగా తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకువచ్చి కష్టపడి చదివినందుకు అభినందించారు మునుముందు రాష్ట్రస్థాయిలో మొదటి ర్యాంకు సాధించే విధంగా చదవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రెడ్డి గోపి జిల్లా కమిటీ సభ్యులు అల్లాడి రాజు, మొగిలి వెంకటేష్ కడారి శ్రీనివాస్ ఎడ్ల శ్రీనివాస్ చిట్టి నరేష్ మాల మహానాడు యువకులు మరియు తదితరులు పాల్గొన్నారు.

# జూన్ 1 సీఎం సభ ఏర్పాట్లు పకడ్బందీగా చేపట్టాలి : కలెక్టర్ హరిత



**హైదరాబాద్ పల్స్ న్యూస్, మే 29, కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి:** కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా రెబ్బెన మండలం కాగజ్‌నగర్ ఎక్స్‌రోడ్ వద్ద జూన్ 1న నిర్వహించనున్న ముఖ్యమంత్రి బహిరంగ సభ ఏర్పాట్లను శుక్రవారం జిల్లా కలెక్టర్ కె.హరిత స్వయంగా పరిశీలించారు. ఎమ్మెల్సీ దండే విఠల్, అదనపు కలెక్టర్ యువరాజ్ మర్మాట్, సబ్ కలెక్టర్ శ్రద్ధ శుక్లా, ఎమ్మెల్యేలు కొక్కిరాల ప్రేమ్‌సాగర్‌రావు, వెడ్మ బొజ్జులతో కలిసి సభాస్థలి తనిఖీ చేశారు. హెలిప్యాడ్, సభా వేదిక, వాహన పార్కింగ్, భద్రతా ఏర్పాట్లు, ప్రముఖుల రాకపోకల మార్గాలు సక్రమంగా సిద్ధం చేయాలని ఆదేశించారు. సభ సమయంలో నిరంతర విద్యుత్ సరఫరా, త్రాగునీరు, పారిశుద్ధ్యం తదితర సౌకర్యాలు కల్పించి, హాజరయ్యే ప్రజలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చూడాలని సూచించారు.

# జొన్నల కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే డా. పట్లోళ్ల సంజీవరెడ్డి



**హైదరాబాద్ పల్స్ న్యూస్, మే 29, నారాయణఖేడ్ :** మానూర్ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన జొన్నల కొనుగోలు కేంద్రాన్ని నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి శుక్రవారం నాడు ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా కొనుగోలు కేంద్రంలో అందుబాటులో ఉన్న సౌకర్యాలను తనిఖీ చేసి, అక్కడికి వచ్చిన రైతులతో ఆయన స్వయంగా మాట్లాడారు. జొన్నల కొనుగోలు ప్రక్రియ, నాణ్యతా ప్రమాణాలు, తూకం తదితర విషయాలపై రైతులతో చర్చించి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.రైతులకు కొనుగోలు కేంద్రాలలో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, తూకంలో ఎలాంటి వ్యత్యాసాలు రాకుండా పారదర్శకంగా వ్యవహరించాలని అక్కడి అధికారులను ఎమ్మెల్యే ఖచ్చితంగా ఆదేశించారు.అనంతరం డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి మాట్లాడుతూ, కొనుగోలు కేంద్రాలపై మరియు ప్రభుత్వంపై బీజేపీ, బీఆర్ఎస్ పార్టీల నాయకులు చేస్తున్న అసత్య ప్రచారాలను, తప్పుడు ఆరోపణలను రైతులు, ప్రజలు ఎవరూ నమ్మవద్దని కోరారు. రాజకీయ లబ్ధి కోసమే ప్రతిపక్షాలు తప్పుడు ప్రచారాలు చేస్తున్నాయని ఆయన మండిపడ్డారు.“ఇది పూర్తిస్థాయిలో రైతుల కోసం పనిచేసే ప్రజా ప్రభుత్వం. రైతులు ఆందోళన చెందాల్సిన అవసరమే లేదు. రైతులు పండించిన పంటలో చివరి గింజ వరకు ప్రభుత్వమే కొనుగోలు చేస్తుంది.

**ప్రతి రైతుకూ మద్దతు ధర కల్పించి తీరుతాం.”**

**డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి, ఎమ్మెల్యే, నారాయణఖేడ్**

రైతు సంక్షేమమే ధ్యేయంగా ఈ ప్రభుత్వం ముందుకు సాగుతోందని, కొనుగోళ్లు పూర్తయ్యే వరకు అధికారులు నిరంతరం పర్యవేక్షిస్తారని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సిద్ధ రెడ్డి నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు, శ్రీకాంత్ పి ఏ సి యస్ ఛైర్మెన్,మాణిక్ రావు పాటిల్, సచిన్ పాటిల్ నగల్ గిద్దా మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు,స్థానిక కాంగ్రెస్ నాయకులు, ప్రజాప్రతినిధులు, అధికారులు మరియు పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

# రాయిపల్లి శివారులో బయటపడిన పురాతన డ్యాంను పరిశీలించిన ఎమ్మెల్యే సంజీవరెడ్డి



**హైదరాబాద్ పల్స్ న్యూస్, మే 29, నారాయణఖేడ్ :** మానూర్ మండలం పరిధిలోని రాయిపల్లి గ్రామ శివారులో సింగూర్ ప్రాజెక్టు మరమ్మత్తు పనుల నేపథ్యంలో నీటిని దిగువకు విడుదల చేయడంతో, నిజాం పాలన కాలంలో నిర్మించిన ఒక అరుదైన పురాతన డ్యాం (ఆనకట్ట) పైకి తేలింది. ఈ విషయం తెలుసుకున్న నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి శుక్రవారం నాడు రాయిపల్లి గ్రామ శివారులోని సదరు పురాతన డ్యాం ప్రాంతాన్ని స్వయంగా సందర్శించి, పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డ్యాం నిర్మాణ శైలిని, దాని ప్రస్తుత స్థితిగతులను క్షుణ్ణంగా పరిశీలించారు. అనంతరం అక్కడి రైతులు, స్థానిక ప్రజలతో సమావేశమై డ్యాంకు సంబంధించిన చారిత్రక, సాంకేతిక అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు. ఈ పాత డ్యాం ఆధారంగా నిలిచే నీటి నిల్వ సామర్థ్యం, స్థానిక వ్యవసాయానికి జరిగే మేలు తదితర వివరాలను రైతులను అడిగి తెలుసుకున్నారు.ఈ పురాతన డ్యాం నిర్మాణాన్ని బేస్ (ఆధారం) చేసుకుని, ఇక్కడ సరికొత్త సాంకేతికతతో కూడిన నూతన డ్యామ్ లేదా అత్యాధునిక “రబ్బర్ డ్యాం” నిర్మాణం చేపడితే ఎలా ఉంటుందనే ఆలోచనను ఎమ్మెల్యే వ్యక్తపరిచారు. దీనిపై ఆయన నీటిపారుదల శాఖ (ఇరిగేషన్ డిపార్ట్మెంట్) ఉన్నతాధికారులతో తక్షణమే ఫోన్ లో మాట్లాడారు. ఇక్కడ లభ్యమైన పురాతన డ్యాం విశేషాలను, దాని భౌగోళిక ప్రాధాన్యతను అధికారులకు వివరించారు. ఈ ప్రాంతంలో కొత్త డ్యాం లేదా రబ్బర్ డ్యాం నిర్మాణానికి ఉన్న సాధ్యసాధ్యాలపై సమగ్ర సాంకేతిక సర్వే నిర్వహించి, నివేదిక అందించాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి మాట్లాడుతూ:..”నిజాం కాలం నాటి ఈ పురాతన డ్యాం బయటపడటం ఈ ప్రాంత రైతులకు ఒక మంచి పరిణామం. ఈ పాత నిర్మాణాన్ని ఉపయోగించుకుంటూ ఇక్కడ నూతన డ్యామ్ లేదా రబ్బర్ డ్యాం నిర్మిస్తే, చుట్టుపక్కల వందలాది ఎకరాలకు సాగునీరు అందడమే కాకుండా భూగర్భ జలాలు భారీగా పెరుగుతాయి.అని ఎమ్మెల్యే అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, ముఖ్య నాయకులు, నీటిపారుదల శాఖ స్థానిక సిబ్బంది, మరియు రాయిపల్లి గ్రామ రైతులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

# బదిలీపై వెళ్తున్న కార్యదర్శి వెంకటేష్ కి ఘన సన్మానం

## సరండి గ్రామపంచాయతీకి వచ్చే నూతన కార్యదర్శిపై పేదల ఆశలు.

**హైదరాబాద్ పల్స్ న్యూస్, మే 29,కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి:** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా వాంకిడి మండలం సరండి గ్రామపంచాయతీ కార్యదర్శి వెంకటేష్ వేరే గ్రామపంచాయతీకి బదిలీ కావడంతో ఆయనకు గ్రామపంచాయతీ కార్యాలయంలో ఘనంగా సన్మానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు సభ్యులు, గ్రామపంచాయతీ సిబ్బంది, పలువురు గ్రామస్తులు పాల్గొని శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు. అనంతరం ఒకరికొకరు స్వీట్లు తినిపించుకొని హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పలువురు గ్రామస్తులు మాట్లాడుతూ.. గ్రామపంచాయతీకి నూతన కార్యదర్శి రావడం ఆనందదాయకమని పేర్కొన్నారు. గ్రామంలో పేదలకు సంబంధించిన సమస్యలు, ప్రభుత్వ పథకాల అమలులో ఉన్న లోపాలు త్వరగా పరిష్కారమవుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ఇదిలా ఉండగా,గతంలో విడుదలైన ఇందిరమ్మ ఇళ్ల మొదటి జాబితాపై గ్రామంలో అనేక ఆరోపణలు వెల్లువెత్తినట్లు తెలుస్తోంది. అర్హులైన నిరుపేదలకు న్యాయం జరగలేదని పలువురు పేద కుటుంబాలు ఆవేదన వ్యక్తం చేస్తున్నాయి. ప్రభుత్వ పథకాల అమలులో అవకతవకలు జరిగాయని, గ్రామ సభల్లో కొంతమంది వార్డు సభ్యులు ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారనే విమర్శలు కూడా వినిపిస్తున్నాయి. అనేక సమస్యలను పరిష్కరించాలని పేద ప్రజలు గతంలో పలుమార్లు అధికారులను ఆశ్రయించిన సందర్భాలు ఉన్నాయని గ్రామస్తులు చెబుతున్నారు. కొత్తగా బాధ్యతలు స్వీకరించే కార్యదర్శి పారదర్శకంగా పనిచేసి నిజమైన అర్హులకు ప్రభుత్వ పథకాలు అందేలా చూడాలని నిరుపేదలు




కోరుతున్నారు.సర్పంచ్ బాపూజీ, మాజీ సర్పంచ్ బాపురావు, తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే నుంచే ప్రాణహాని ఉందంటూ ఎస్పీని ఆశ్రయించిన సీనియర్ జర్నలిస్ట్ డి.వై. గిరి

**డోర్నకల్ రాజకీయాల్లో కలకలం... భద్రత కల్పించాలంటూ వినతి**

**ఆయుధ లైసెన్స్ కోసం కూడా అధికారులను కోరిన ఆర్ఎల్డీ జిల్లా అధ్యక్షుడు**

బ, ా తి క ం గా

**హైదరాబాద్ పల్స్, మే 29, మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి:** మహబూబాబాద్ జిల్లా డోర్నకల్ నియోజకవర్గంలో రాజకీయంగా సంచలనానికి దారితీసిన ఘటన చోటుచేసుకుంది. సీనియర్ ఫ్రీలాన్స్ జర్నలిస్ట్, రాష్ట్రీయ లోక్‌దళ్ (ఆర్ఎల్డీ) జిల్లా అధ్యక్షుడు డి.వై. గిరి తన ప్రాణాలకు తీవ్ర ముప్పు ఉందంటూ జిల్లా పోలీస్ సూపరింటెండెంట్ (ఎస్పీ)ను స్వయంగా కలిసి ఫిర్యాదు చేశారు. డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ జాటోత్ రామచంద్రు నాయక్, ఆయన అనుచరుల నుంచే తనకు ప్రమాదం ఉందని ఆరోపిస్తూ రాతపూర్వక వినతిపత్రాన్ని సమర్పించారు.గత 37 సంవత్సరాలుగా జర్నలిజం రంగంలో కొనసాగుతూ ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తున్నానని డి.వై. గిరి పేర్కొన్నారు. నియోజకవర్గంలో భూకబ్జాలు, మున్సిపల్ అక్రమాలు, ఇసుక, గుట్కా, ఇతర మాఫియా కార్యకలాపాలపై తాను వరుస కథనాలు ప్రచురిస్తూ ప్రజల తరఫున ప్రశ్నిస్తున్నందుకే తనపై రాజకీయ కక్ష పెంచుకున్నారని ఆరోపించారు.

**“నా కదలికలపై నిఘా పెడుతున్నారు”**

తన ఫిర్యాదులో డి.వై. గిరి తీవ్ర ఆరోపణలు చేశారు. ఎమ్మెల్యే అనుచరులు తన కదలికలపై నిఘా ఉంచుతున్నారని, తాను ఒంటరిగా వెళ్లే ప్రాంతాలపై సమాచారం సేకరిస్తున్నారని పేర్కొన్నారు. తనను అడ్డుతొలగించేందుకు కుట్రలు జరుగుతున్నాయనే అనుమానాలు ఉన్నాయని, దీనిపై ప్రత్యేక దర్యాప్తు జరిపించాలని కోరారు. జిల్లా పోలీస్ యంత్రాంగం వెంటనే స్పందించి తన భద్రతను సమీక్షించాలని, థ్రెట్ పర్సెప్షన్ ఆధారంగా ప్రభుత్వ గన్‌మెన్ల భద్రత కల్పించాలని వినతిపత్రంలో పేర్కొన్నారు. ప్రజా సమస్యలపై పోరాడుతున్న వ్యక్తిగా తన భద్రత ప్రభుత్వ బాధ్యత అని ఆయన అభిప్రాయపడ్డారు.



**ఆయుధ లైసెన్స్ కోసం విజ్ఞప్తి**

క్షేత్రస్థాయిలో తరచుగా పర్యటించాల్సి వస్తోందని, అనేక సందర్భాల్లో ఒంటరిగా ప్రయాణాలు చేయాల్సి వస్తోందని డి.వై. గిరి తెలిపారు. ఈ పరిస్థితుల్లో స్వీయ రక్షణ కోసం చట్టబద్ధంగా ఆయుధాన్ని కలిగి ఉండేందుకు ‘ఆయుధ లైసెన్స్’ మంజూరు చేయాలని కూడా ఎస్పీకి చేసిన వినతిలో కోరారు.

**“జర్నలిస్టులపై ఒత్తిళ్లు పెరుగుతున్నాయి”**

ప్రజాస్వామ్యంలో నాలుగో స్థంభంగా భావించే జర్నలిస్టులు భయాందోళనలు లేకుండా పనిచేసే పరిస్థితులు ఉండాలని డి.వై. గిరి పేర్కొన్నారు. అవినీతి అంశాలను వెలుగులోకి తీసుకువస్తున్నందుకు ప్రాణహాని ఎదురవడం బాధాకరమని అన్నారు. తనకు ఏదైనా అపాయం జరిగితే దానికి సంబంధిత రాజకీయ నాయకులు, వారి అనుచరులు మరియు బాధ్యులైన వ్యవస్థలే పూర్తి బాధ్యత వహించాల్సి ఉంటుందని స్పష్టం చేశారు.

**జిల్లా రాజకీయాల్లో చర్చనీయాంశం**

ఈ ఫిర్యాదు ప్రస్తుతం జిల్లా రాజకీయ వర్గాల్లో తీవ్ర చర్చకు దారితీసింది. జర్నలిస్టు చేసిన ఆరోపణలపై పోలీసులు ఎలా స్పందిస్తారు? భద్రత కల్పిస్తారా? అనే అంశాలపై ఆసక్తి నెలకొంది. మరోవైపు ప్రజా సమస్యలపై ప్రశ్నించే జర్నలిస్టులకు రక్షణ అవసరమనే చర్చ కూడా మళ్లీ తెరపైకి వచ్చింది.

**ప్రజాస్వామ్యంలో మీడియా స్వేచ్ఛకు భద్రత అవసరం**

ప్రజల సమస్యలను వెలుగులోకి తీసుకువచ్చే జర్నలిస్టుల భద్రతను ప్రభుత్వం మరియు పోలీస్ యంత్రాంగం సీరియస్‌గా తీసుకోవాల్సిన అవసరం ఉందని పలువురు సామాజిక వేత్తలు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

# విద్యానగర్ లో అక్రమ నిర్మాణాలు...

## ఏమి పట్టనట్టు చూస్తున్న అధికారులు.!

**పట్టించుకోని జిల్లా పంచాయతీ అధికారులు**


**పెద్దపెద్ద కాలువలను సైతం కబ్జా చేసి షాపింగ్ లు నిర్మించారు**

**వర్షం వస్తే నేషనల్ హైవే రోడ్లు చెరువులను తలపిస్తున్నాయి**

**అక్రమ నిర్మాణాలను ఆపి కూల్చివేయాల్సిందిగా కోరుతున్న ప్రజలు**

**అక్రమ నిర్మాణాలు అని తెలిసిన ఏమీ చేయలేక చూస్తున్న అధికారులు**

**హైదరాబాద్ పల్స్ న్యూస్, మే 29, భద్రాద్రి జిల్లా ప్రతినిధి :**
భద్రాద్రి, కొత్తగూడెం జిల్లా చుంచుపల్లి మండలం విద్యానగర్ గ్రామపంచాయతీ పరిధిలో అక్రమ నిర్మాణాల జోరు పెరిగింది నిస్సహాయ స్థితిలో పంచాయతీ అధికారులు ఉన్నారు. పంచాయతీ అధికారులు నోటీసులు అందజేస్తున్నప్పటికీ అవేమీ పట్టించుకునే పరిస్థితిలో జి ప్లస్ త్రీ అక్రమ నిర్మాణదారులు లేకపోవడం చూస్తుంటే వారికి అండగా రాజకీయ నాయకులు ఉన్నారన్నది స్పష్టంగా అర్థమవుతుంది. గిరిజన చట్టాలను తుంగలో తొక్కుతూ గిరిజనేతరులు నేషనల్ హైవే రోడ్ల ఆనుకొని పార్కింగ్ స్థలాలు లేకుండానే అక్రమ నిర్మాణాలు నిర్మిస్తున్నారు రోడ్లపైనే ఇసుక కంకర ఐరన్ వేస్తూ వాహనదారులకు ఇబ్బందులు కలిగిస్తున్నారు. ఏదైనా జరగరాని ప్రమాదాలు జరిగితే బాధ్యులు ఎవరు అన్నది ప్రశ్నగా మిగిలిపోతుంది. గిరిజనేతరులే అక్రమ కట్టడాలు కడుతున్నారు. చింతలచెరువు ఆధునికరించడం కొరకు ఎమ్మెల్యే ఎంత కృషి చేస్తున్నారు. బఫర్ జోన్లలో కట్టకు అనుకునే నిర్మాణాలు జరుగుతున్న అధికారులు మాత్రం పట్టించుకునే పరిస్థితిలో లేరు చిన్న వర్షం వస్తే రోడ్లన్నీ జలమయమై అధికారులు అటు ఇటు పరుగులు పెట్టడం తప్ప చేసేదేమ లేదు. ముందస్తుగానే కాలువలను ఆక్రమించి కట్టే కట్టడాలను కట్టకుండా చేస్తే ఇటువంటి పరిస్థితులు ఏర్పడేవి కావని పలువురు వాపోతున్నారు. రోడ్లు దాటి వెళ్ళవలసిన వర్షపు నీరు ఈరోజు వెళ్లే పరిస్థితి లేకుండా కాలవలను కబ్జా చేసి నిర్మాణాలు చేస్తున్నారు ఇవన్నీ అధికారులకు తెలిసినప్పటికీ ఒక్కరు కూడా పట్టించుకునే పరిస్థితులు లేరు. జిల్లా పంచాయతీ అధికారులు స్పందిస్తే గాని ఇక్కడ పరిస్థితి స్వయంగా పర్యవేక్షించి ఎటువంటి చర్యలు తీసుకోవాలో జిల్లా అధికారులు వర్షాలు రాకముందే నిర్ణయం తీసుకుంటే ముందు ముందు రోజులో ప్రజలు ఇబ్బందులు పడకుండా ఉంటుందని ప్రజలు కోరుతున్నారు. జిల్లా అధికారులు ఇప్పటికైనా స్పందించి అక్రమంగా



కాలువలను ఆక్రమించి నిర్మించిన నిర్మాణాలను కూల్చివేయాలని బఫర్ జోన్ లాలో కట్టే నిర్మాణాలను కూడా కూల్చివేయాలని గిరిజన చట్టాలను తుంగలో తొక్కుతూ అక్రమ నిర్మాణాలు నిర్మిస్తున్న వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని కోరుతున్న ప్రజలు.

# బూరుగుపాడు కాంగ్రెస్ యూత్ విభాగానికి కొత్త సారథి

**యూత్ అధ్యక్షుడిగా కొత్త లక్ష్మణ్ నియామకం**

**గ్రామ యువతకు సేవ చేయడమే లక్ష్యమన్న యువ నాయకుడు**

**హైదరాబాద్ పల్స్, మే 29, మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి:**
డోర్నకల్ మండలం బూరుగుపాడు గ్రామంలో కాంగ్రెస్ పార్టీ యువజన విభాగాన్ని మరింత బలోపేతం చేసే దిశగా పార్టీ కీలక నిర్ణయం తీసుకుంది. గ్రామ కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షుడిగా యువ నాయకుడు కొత్త లక్ష్మణ్‌ను నియమిస్తూ పార్టీ నాయకులు అధికారికంగా ప్రకటించారు. ఈ నియామకం గ్రామ రాజకీయాల్లో కొత్త ఉత్సాహాన్ని నింపిందని స్థానిక నాయకులు పేర్కొన్నారు. కొత్త లక్ష్మణ్ యువతలో మంచి గుర్తింపు కలిగిన నాయకుడిగా ఉండటంతో గ్రామంలో కాంగ్రెస్ పార్టీకి మరింత బలం చేకూరుతుందని నాయకులు ఆశాభావం వ్యక్తం చేశారు. పార్టీ తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ యువత సమస్యల పరిష్కారం, గ్రామ ప్రజల అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తానని కొత్త లక్ష్మణ్ తెలిపారు. గ్రామంలో నిరుద్యోగ యువతకు అండగా నిలుస్తూ, ప్రజా సమస్యలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లేందుకు కట్టుబడి పనిచేస్తానని ఆయన స్పష్టం చేశారు. యువతను కాంగ్రెస్ పార్టీ వైపు ఆకర్షించేలా గ్రామస్థాయిలో పార్టీ కార్యక్రమాలను మరింత చురుకుగా నిర్వహిస్తామని తెలిపారు. ఈ సందర్భంగా తనకు యూత్ అధ్యక్ష పదవి బాధ్యతలు అప్పగించిన గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దబ్బా శ్రీను, ఉపాధ్యక్షులు సోమనబోయిన నర్సింహారావుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. పార్టీ ఆశయాలకు అనుగుణంగా గ్రామంలో పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని పేర్కొన్నారు. కొత్త లక్ష్మణ్ నియామకంపై గ్రామ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు హర్షం వ్యక్తం చేస్తూ ఆయనకు అభినందనలు తెలిపారు. యువతతో కలిసి గ్రామాభివృద్ధి కోసం పనిచేసి పార్టీకి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.

**యువతతో ముందుకు - అభివృద్ధే లక్ష్యం**

గ్రామ యువత సమస్యల పరిష్కారం, ప్రజాసేవ, పార్టీ బలోపేతమే తన ప్రధాన ధ్యేయమని కొత్త లక్ష్మణ్ తెలిపారు. రాబోయే రోజుల్లో గ్రామంలో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టనున్నట్లు వెల్లడించారు.



# తెల్లబండ తండా గ్రామ కాంగ్రెస్ కమిటీ ప్రకటన

**గ్రామ స్థాయిలో పార్టీ బలోపేతానికి కొత్త కమిటీ నియామకం**

**హైదరాబాద్ పల్స్, మే 29, మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి:**
డోర్నకల్ మండలం తెల్లబండ తండా గ్రామంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీని అధికారికంగా ప్రకటించారు. గ్రామంలో పార్టీని మరింత బలోపేతం చేయడం, ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయడం లక్ష్యంగా ఈ కమిటీని ఏర్పాటు చేసినట్లు పార్టీ నాయకులు తెలిపారు. గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా గుగులోత్ సక్రాం సాధును నియమించగా, ఉపాధ్యక్షుడిగా జర్పుల ఉపేందర్ (డీజే) బాధ్యతలు చేపట్టారు. మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలిగా భూక్యా కళావతి రమేష్‌ను నియమించారు. యువతను పార్టీ వైపు ఆకర్షించే దిశగా యూత్ అధ్యక్షుడిగా బాణోత్ వెంకన్నకు బాధ్యతలు అప్పగించారు. రైతు సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించేందుకు కిసాన్ సెల్ అధ్యక్షుడిగా జర్పుల మాకుల్‌ను నియమించారు. ప్రధాన కార్యదర్శులుగా ఇస్లావత్ వినోద్, మాలోత్ రామచంద్రులు ఎంపిక కాగా, కార్యదర్శులుగా భూక్యా మల్సూర్, గుగులోత్ రాజారాం బాధ్యతలు స్వీకరించారు. అలాగే సోషల్ మీడియా విభాగ బాధ్యతలను జర్పుల ఉపేందర్‌కు అప్పగించినట్లు పార్టీ నాయకులు వెల్లడించారు. గ్రామంలో పార్టీ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో సోషల్ మీడియా కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. కొత్త కమిటీ నియామకంతో గ్రామంలో కాంగ్రెస్ పార్టీకి మరింత బలం చేకూరుతుందని నాయకులు ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రజల సమస్యల పరిష్కారం, గ్రామాభివృద్ధి, యువత మరియు రైతుల సంక్షేమం కోసం కమిటీ సభ్యులు సమిష్టిగా పనిచేయాలని నిర్ణయించుకున్నట్లు తెలిపారు.

**గ్రామాభివృద్ధే లక్ష్యం - ప్రజాసేవే ధ్యేయం**




కొత్త కమిటీ సభ్యులకు గ్రామ నాయకులు, కార్యకర్తలు అభినందనలు తెలియజేస్తూ, పార్టీ ఆశయాలకు అనుగుణంగా గ్రామంలో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయాలని ఆకాంక్షించారు.

# టీఎంసీ కార్యకర్తల సహకారంతోనే... భారత్‌లోకి చొరబాట్లు...

## సంచలన విషయాలు వెల్లడించిన బంగ్లాదేశీ వలసదారులు

**హైదరాబాద్ పల్స్ న్యూస్, మే 29, సెంట్రల్ బ్యూరో:**
పశ్చిమ బెంగాల్‌లోని సువేందు అధికారి ప్రభుత్వం అక్రమ వలసలపై ఉక్కుపాదం మోపుతోంది. బంగ్లాదేశీ వలసదారులపై కఠిన చర్యలు చేపడుతోంది. బెంగాల్ నుంచి వెళ్లగొట్టకముందే పారిపోవాలని సీఎం సువేందు చొరబాటుదారులకు తీవ్ర హెచ్చరికలు చేశారు. లేదంటే కఠిన చర్యలు తీసుకుంటామని, డిటెన్షన్ కేంద్రాలకు పంపుతామని వార్నింగ్ ఇచ్చారు. సీఎం వార్నింగ్‌తో వందలాది మంది బంగ్లాదేశ్ అక్రమ వలసదారులు సరిహద్దులు, రవాణా కేంద్రాల వైపు పరుగులు తీస్తున్నారు. వీరిలో దశాబ్దాలుగా భారత్‌లో నివాసం ఉంటున్నవారు ఉన్నారు.

**10 నిమిషాల్లో భారత్‌లోకి..**

ఈ సందర్భంగా వలసదారులు కీలక విషయాలను వెల్లడించారు. తాము ఎలా సరిహద్దు దాటి భారత్‌లోకి ప్రవేశించామో, ఎలా గుర్తింపు పత్రాలు పొందామో బహిర్గతం చేశారు. కొందరు తాము నదులు దాటి భారత్‌లోకి ప్రవేశించినట్లు చెప్పారు. మరికొందరు 'దలాల్'లుగా పిలిచే మధ్యవర్తులు రాత్రివేళల్లో బీఎస్ఎఫ్ గస్తీని గమనిస్తూ, గ్యాప్ దొరికిన వెంటనే తమను భారత్‌లోకి పంపేవారని వెల్లడించారు. "దలాల్‌కు ఓ నెట్ వర్క్ ఉంటుంది. రాత్రి వేళల్లో ఏ ప్రాంతంలో బీఎస్ఎఫ్ నిఘా ఉందో.. ఎక్కడ లేదో వారు ముందు తనిఖీ చేస్తారు. గ్యాప్ దొరకగానే సరిహద్దు దాటించేస్తారు. ఒక్కోసారి రాత్రంతా అవకాశం కోసం వేచి ఉండాల్సి వచ్చేది. మరికొన్నిసార్లు పది నిమిషాల్లోనే భారత్‌లోకి తీసుకువచ్చేవారు" అని ఓ వ్యక్తి వివరించాడు. ఇలా సరిహద్దులు దాటించినందుకు మధ్యవర్తులు ఒక్కొక్క వలసదారుడి నుంచి రూ. 7,000 నుంచి రూ. 8,000 వరకు తీసుకునేవారని పేర్కొన్నారు. మరో బంగ్లాదేశీ వ్యక్తి మాట్లాడుతూ.. సైనిక భద్రత ఉన్నప్పటికీ రూ. 20,000 చెల్లించి భారత్‌లోకి ప్రవేశించానని తెలిపాడు. "ఆధార్ కార్డు కోసం మరో రూ. 2,000 నుంచి రూ. 3,000 ఖర్చయింది. తర్వాత రైలులో బెంగళూరుకు చేరుకున్నా" అని చెప్పాడు.



**టీఎంసీ కార్యకర్తలే సాయం చేశారు..**

గతంలో పశ్చిమ బెంగాల్‌లో తృణమూల్ కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పుడు ఆ పార్టీ కార్యకర్తల ద్వారా తాము గుర్తింపు కార్డులు, ఓటరు కార్డులను పొందామని పలువురు వలసదారులు సంచలన విషయాలను బయటపెట్టారు. అంతేకాదు, వివిధ ప్రభుత్వ పథకాల ద్వారా తాము నగదు ప్రయోజనాలను కూడా పొందినట్లు వివరించారు. దేశంలో ఓటు హక్కు కూడా వినియోగించుకున్నట్లు వారు చెప్పారు. అయితే, ప్రస్తుతం ప్రభుత్వం మారడంతో పరిస్థితులు కూడా పూర్తిగా మారిపోయాయని చెప్పారు. బంగ్లాదేశ్ వలసదారులకు ఇళ్లు అద్దెకు ఇస్తే భారీ జరిమానా, జైలు శిక్ష పడుతుందన్న ప్రభుత్వ హెచ్చరికలతో.. యజమానులు తమను ఖాళీ చేయిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

# కుమురం భీం ఆశయాలతో యువత ముందుకు సాగాలి

## గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా





**హైదరాబాద్ పల్స్ న్యూస్, మే 29, కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి:**
కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా రౌట సంకెపల్లి గ్రామంలో శుక్రవారం నిర్వహించిన "కుమురం భీం జల్ జంగల్ జమీన్ స్ఫూర్తి గ్రామోత్సవం-2026"లో తెలంగాణ గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. రౌట సంకెపల్లి కేవలం ఒక గ్రామం కాదని, ఆదివాసీ వీరత్వం, త్యాగం, ఆత్మగౌరవానికి ప్రతీకమని గవర్నర్ స్పష్టం చేశారు. "జల్ జంగల్ జమీన్" నినాదం ప్రకృతి-మనిషి సహజీవనానికి చిహ్నమని, కుమురం భీం త్యాగం దేశ ఆత్మగౌరవానికి చిరస్మరణీయమని వివరించారు. యువత అభివృద్ధి పథంలో సాగుతూ తమ మూలాలు, సంస్కృతిని మరవొద్దని పిలుపు నిచ్చారు. మహిళా సాధికారత లేకుండా సమాజ అభివృద్ధి సాధ్యం కాదని నొక్కిచెప్పారు. మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ మాట్లాడుతూ కుమురం భీం ఆత్మగౌరవ పోరాటానికి పునాది వేసిన యోధుడని కొనియాడారు. కార్యక్రమంలో గవర్నర్ గిరిజన కుటుంబాలకు సౌర విద్యుత్ పలకలు పంపిణీ చేశారు. కొమురం భీం కాంస్య విగ్రహ ప్రతిష్టాపనకు శంకుస్థాపన నిర్వహించారు.

# అధిక ధరలకు యూరియా అమ్మితే లైసెన్స్ రద్దు

## ఎ.డి.ఎ మనోహర్ హెచ్చరిక




హైదరాబాద్ పల్స్ న్యూస్, మే 29, కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి:
కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కాగజ్‌నగర్ మండలంలోని ఎరువులు, విత్తనాల డీలర్లతో శుక్రవారం సహాయ వ్యవసాయాధికారి (ఎ డి ఎ) మనోహర్ సమావేశం నిర్వహించారు. అధిక ధరలకు యూరియా విక్రయిస్తే లైసెన్స్ సస్పెండ్ చేస్తామని స్పష్టం చేశారు. బుకింగ్ చేసుకొని వచ్చిన రైతులకు తప్పనిసరిగా యూరియా అందించాలని, లింక్ ప్రొడక్టులు అంటగట్టొద్దని ఆదేశించారు. నాసిరకం విత్తనాలు, పురుగుమందులు రైతులపై రుద్దినా, అనవసరంగా వేధించినా క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. ఎరువుల నిల్వలు, విత్తనాల ధరలు అందరికీ కనిపించేలా ప్రదర్శించాలని సూచించారు. సమావేశం అనంతరం వ్యవసాయాధికారి రామకృష్ణ షాపుల తనిఖీలు నిర్వహించి కొన్నింటికి స్టాప్ సేల్ నోటీసులు జారీ చేశారు. సమావేశంలో ఏఈఓలు సృజన, శ్రీనివాస్, డీలర్లు పాల్గొన్నారు.

# కబ్జా లేకున్నా... కబ్జా చిత్రీకరణ.!

**రాజకీయా లబ్ది కోసం కొందరు వెనుకాల ఉండి నడిపిస్తున్న వైనం.**

**నాపై తప్పుడు ఫిర్యాదులు చేస్తున్నారు అంటున్న మాజీ ఎంపీపీ.**



హైదరాబాద్ పల్స్ న్యూస్, మే 29, కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి:
కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ టి మండలం వేంపల్లి గ్రామంలో గతంలో 40 సంవత్సరాల క్రితం పెద్దలు మండోరే శ్యామరావు తండ్రికి అమ్మిన లావని పట్టాను కబ్జా భూమిగా చిత్రికరణ. మాజీ ఎంపీపీ ఇంటి స్థలంకు పరుశురాం కు ఎలాంటి సంబంధం లేదు. రాజకీయా లబ్ది కోసం కొందరు వెనుకాల ఉండి నడిపిస్తున్న వైనం మొన్న మహారాష్ట్ర కు చెందిన వెట్టి పరశురాం అనే వ్యక్తి వేంపల్లి లో మాజీ ఎంపీపీ ఇంటి స్థలం మరియు 5 ఎకరాల భూమి కబ్జా అని ఆరోపణలు చేయగా.. గ్రామస్తులను వివరణ కోరగా ఇది మాజీ ఎంపీపీ చాగంలాల్ కుమారుడు సాధాబైనా ద్వారా అతనికి వారసత్వం గా వచ్చిన భూమిని అమ్మిన్నాడు అని తెలిసింది. కాగా పరుశురాం తండ్రి 40 సంవత్సరాల క్రితం మాండోర్ శ్యామరావు తండ్రి కి అమ్మగా 40 ఏండ్ల నుండి కస్తులో ఉన్నట్లు తెలుపగ పరుశురాం అతని బంధువులు కూడా రాసి ఇచ్చిన పత్రాలను చూపరని. ఇందంతా కొంత మంది వ్యక్తులు రాజకీయా ప్రతీకారం కోసం వెనుక ఉండి నడిపిస్తున్నారని.. గ్రామస్తులు వాపోయారు. ఇలాంటి బురద చల్లే ఆలోచనలు మానుకోవాలని నీతి నిజాయితీలతో ఉండాలని గ్రామస్థులు అన్నారు.

# అక్రమ ఇసుక ట్రాక్టర్ పట్టివేత... కేసు నమోదు....




**హైదరాబాద్ పల్స్ న్యూస్, మే 29, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి** : యాదగిరిగుట్ట మండలం ధర్మారెడ్డి గూడెం గ్రామానికి చెందిన ట్రాక్టర్ రాజాపేట మండలం రఘునాథపురం వాగు నుండి అక్రమంగా ఇసుకను శుక్రవారం తరలిస్తుండగా ఎస్ఐ లింగారెడ్డి పట్టుకొని కేసు నమోదు చేశారు. ఉదయం 8:30 గంటలకు అక్రమంగా రఘునాథపురం వాగు నుండి ఇసుకను తరలిస్తున్నారని రాజపేట పోలీస్ లకు సమాచారం రాగా వెంటనే స్పందించి ట్రాక్టర్ ను పట్టుకున్నారు. ధర్మారెడ్డి గూడెం గ్రామానికి చెందిన వేముల చందు అనే వ్యక్తి తన ఓనర్ శివరాత్రి ప్రవీణ్ ట్రాక్టర్ (స్వరాజ్ టీజీ 30టీ 5639) తో శివరాత్రి ప్రవీణ్ ఆదేశాల మేరకు అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్నారని చెప్పగా వెంటనే అతన్ని, అట్టి ట్రాక్టర్ పోలీస్ స్టేషన్ కు తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ లింగారెడ్డి చెప్పారు

# ఆర్‌బీఐ సంచలన ప్లాన్.. కాగితపు నోట్ల స్థానంలో 'ప్లాస్టిక్ కరెన్సీ'..!




**హైదరాబాద్ పల్స్ న్యూస్, మే 29, సెంట్రల్ డెస్క్:** భారతదేశ కరెన్సీలో త్వరలోనే సరికొత్త మార్పు రాబోతుందని, ఇందుకోసం ఆర్బీఐ సంచలన ప్లాన్ సిద్ధం చేసిందని సోషల్ మీడియాలో వార్తలు వస్తున్నాయి. గత కొన్నేండ్లుగా అందుబాటులో ఉన్న సాంప్రదాయ కాగితపు నోట్ల స్థానంలో ప్లాస్టిక్ (పాలిమర్ ఆధారిత) కరెన్సీ నోట్లను ప్రవేశపెట్టేందుకు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బీఐ) కసరత్తులు ప్రారంభిస్తోందని తాజా నివేదికలు చెబుతున్నాయి. పెరుగుతున్న నోట్ల ముద్రణ ఖర్చులు, మార్కెట్‌లో త్వరగా పాడైపోతున్న కాగితపు నోట్ల సంఖ్యను తగ్గించేందుకు ఆర్‌బీఐ ఈ విప్లవాత్మక నిర్ణయం దిశగా అడుగులు వేస్తున్నట్లు తెలుస్తోంది. ఇటీవల పాట్నా, ముంబైలలో నిర్వహించిన ఆర్‌బీఐ బోర్డు సమావేశాల్లో ఈ పాలిమర్ నోట్ల ప్రవేశంపై కీలక చర్చలు జరిగినట్లు సమాచారం. కాగితపు నోట్లతో పోలిస్తే ప్లాస్టిక్ నోట్లు తయారీ పరంగా తక్కువ ఖర్చుతో కూడుకున్నవి, ఎక్కువ కాలం మన్నికగా ఉంటాయని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. ఇవి సులభంగా చిరగవు, తడిసినా పాడవవు ఏటీఎం యంత్రాల ద్వారా కూడా వీటిని సులభంగా సరఫరా చేయవచ్చు. ఈ క్రమంలో ఆర్‌బీఐ మొదట ఒక పైలట్ ప్రాజెక్ట్‌ను సిద్ధం చేస్తోందని, త్వరలోనే దీనిపై అధికారిక ప్రకటన వచ్చే అవకాశం ఉందని వార్తలు వస్తున్నాయి. ఇదే కనుక నిజమైతే ఇప్పుడున్న పాత నోట్లను కేంద్ర ప్రభుత్వం విడతల వారిగా రీకాల్ చేసే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.

# కాక్రోచ్ పార్టీకి షాక్.. ఎక్స్ ఖాతా పునరుద్ధరించాలన్న విన్నపాన్ని తిరస్కరించిన హైకోర్టు




**హైదరాబాద్ పల్స్ న్యూస్, మే 29, సెంట్రల్ బ్యూరో:** సోషల్ మీడియాలో రాజకీయ ఉద్యమంగా పుట్టుకొచ్చిన 'కాక్రోచ్ జనతా పార్టీ' ఎక్స్ ఖతా బ్లాక్ అయిన విషయం తెలిసిందే. దీనిపై ఆ పార్టీ వ్యవస్థాపకుడు అభిజిత్ దీప్కే ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించారు. ఎలాంటి కారణం లేకుండానే తమ పార్టీ ఖాతాను ఎక్స్ నిలిపి వేసిందంటూ ఆయన పిటిషన్ వేశారు. ఈ పిటిషన్‌పై ఢిల్లీ హైకోర్టు ఇవాళ విచారణ చేపట్టింది. విచారణ సందర్భంగా పార్టీ ఎక్స్ ఖాతాను వెంటనే పునరుద్ధరించాలని అభిజిత్ తరపు న్యాయవాది కోరారు. ఈ వాదనలపై స్పందించిన కోర్టు.. తక్షణమే ఎక్స్ ఖాతాను పునరుద్ధరించాలన్న విన్నపాన్ని తిరస్కరించింది. ఈ అంశంపై సమగ్ర పరిశీలన అవసరమని పేర్కొంది. ఈ మేరకు దీనిపై సమాధానం కోరుతూ కేంద్ర ప్రభుత్వం, ఎక్స్ సంస్థకు నోటీసులు జారీ చేసింది. కేంద్ర ప్రభుత్వం వాదనలు విన్న తర్వాతే ఖాతా పునరుద్ధరణను పరిశీలిస్తామని తెలిపింది. అనంతరం తదుపరి విచారణను జులై 7వ తేదీకి వాయిదా వేసింది.

# డోర్నకల్‌కు వీడ్కోలు పలికిన ఎస్ఐ వంశీధర్

## నిబద్ధతతో సేవలందించిన అధికారికి పోలీస్ శాఖ ఘన సన్మానం



**హైదరాబాద్ పల్స్, మే 29, మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి:** డోర్నకల్ పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహించిన ఎస్ఐ వంశీధర్ బదిలీపై వెళ్తున్న సందర్భంగా శుక్రవారం పోలీస్ శాఖ ఆధ్వర్యంలో భావోద్వేగ వీడ్కోలు కార్యక్రమం నిర్వహించారు. సీఐ చంద్రమౌళి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పోలీస్ అధికారులు, సిబ్బంది కలిసి ఎస్ఐ వంశీధర్‌ను శాలువాతో ఘనంగా సత్కరించి అభినందనలు తెలిపారు. గత రెండు సంవత్సరాలుగా డోర్నకల్‌లో సేవలందించిన వంశీధర్ ప్రజలతో స్నేహపూర్వకంగా మెలుగుతూ, క్రమశిక్షణతో విధులు నిర్వర్తించిన అధికారిగా ప్రత్యేక గుర్తింపు పొందారు. నిజాయితీ, అంకితభావంతో పనిచేస్తూ ఎలాంటి వివాదాలకు తావివ్వకుండా తన సేవలను కొనసాగించడం ఆయనకు మంచి పేరు తీసుకువచ్చిందని సహచరులు కొనియాడారు. శాంతిభద్రతల పరిరక్షణలో కఠినంగా వ్యవహరించడమే కాకుండా, ప్రజల సమస్యల పరిష్కారంలో మానవత్వంతో స్పందించారని స్థానికులు తెలిపారు. ట్రాఫిక్ నియంత్రణ, యువతకు అవగాహన కార్యక్రమాలు, బాధితులకు తక్షణ సహాయం అందించడం వంటి అంశాల్లో ఆయన సేవలు ప్రజల ప్రశంసలు పొందాయి. ఈ సందర్భంగా సీఐ చంద్రమౌళి మాట్లాడుతూ, "ఎస్ఐ వంశీధర్ విధి నిర్వహణలో ఎల్లప్పుడూ నిబద్ధతతో పనిచేశారు. పోలీస్ శాఖకు మంచి పేరు తీసుకువచ్చిన అధికారిగా నిలిచారు. భవిష్యత్తులో మరింత ఉన్నత స్థానాలకు చేరుకోవాలని కోరుకుంటున్నాం" అని అన్నారు. సహచర పోలీసులు మాట్లాడుతూ డోర్నకల్ ప్రజల హృదయాల్లో వంశీధర్ ప్రత్యేక స్థానం సంపాదించుకున్నారని పేర్కొన్నారు. అనంతరం పుష్పగుచ్ఛాలు అందించి శుభాకాంక్షలు తెలియజేస్తూ వీడ్కోలు పలికారు.

**సేవలతో గుర్తింపు - ప్రజల మన్ననలు పొందిన అధికారి**

ఎస్ఐ వంశీధర్ సేవలను డోర్నకల్ ప్రజలు చిరకాలం గుర్తుంచుకుంటారని పలువురు అభిప్రాయం వ్యక్తం చేశారు.

# కల్వర్టు నిర్మాణానికి శంకుస్థాపన చేసిన ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య



**హైదరాబాద్ పల్స్ న్యూస్, మే 29, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి :** యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండలం దాతరపల్లి గ్రామంలోని గొల్లగుడిసెల మెయిన్ రోడ్‌పై నిర్మించనున్న కల్వర్టు పనులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య శంకుస్థాపన చేశారు. గ్రామ ప్రజలు ఎన్నో రోజులుగా ఎదురుచూస్తున్న ఈ కల్వర్టు నిర్మాణంతో రాకపోకలకు ఎంతో సౌకర్యం కలుగుతుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. వర్షాకాలంలో గొల్లగుడిసెల మెయిన్ రోడ్‌పై ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో స్థానిక ప్రజల విజ్ఞప్తి మేరకు కల్వర్టు నిర్మాణానికి నిధులు మంజూరు చేసి పనులను ప్రారంభిస్తున్నట్లు చెప్పారు. ఈ కల్వర్టు పూర్తయిన తర్వాత గ్రామ ప్రజలకు, రైతులకు, విద్యార్థులకు రవాణా సౌకర్యం మెరుగుపడుతుందని అన్నారు. అభివృద్ధి పనుల్లో ఎలాంటి రాజీ లేకుండా నియోజకవర్గంలోని ప్రతి గ్రామానికి మౌలిక సదుపాయాలు కల్పించడమే తమ లక్ష్యమని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. గ్రామాల్లో రోడ్లు, డ్రైనేజీలు, కల్వర్టులు, తాగునీటి సదుపాయాల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు మరియు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# కల్తీ మద్యం తాగి 15 మంది మృతి..

## పలువురి పరిస్థితి అత్యంత విషమం

**హైదరాబాద్ పల్స్ న్యూస్, మే 29, సెంట్రల్ డెస్క్:** కల్తీ మద్యం తాగి ఏకంగా 15 మంది దుర్మరణం పాలైన హృదయవిదారక ఘటన మహారాష్ట్రలోని పింప్రి-చించ్వాడ్, పుణె జిల్లాలోని వివిధ ప్రాంతాల్లో చోటుచేసుకుంది. మరికొంతమంది ఆసుపత్రుల్లో చావుబతుకుల మధ్య కొట్టుమిట్టాడుతున్నారు. పోలీసుల సమాచారం ప్రకారం.. పింప్రి-చించ్వాడ్ పరిధిలోని దాపోడి, ఫుగేవాడి ప్రాంతాల్లో అత్యధికంగా 8 మంది మరణించారు. అటు పుణె నగర పరిధిలోని కాలేపడల్ ప్రాంతంలో ముగ్గురు, హడప్సర్ ప్రాంతంలో ఇద్దరు చొప్పున ప్రాణాలు కోల్పోయారు. మిగిలిన వారు వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతూ మృతిచెందినట్లుగా తెలుస్తోంది.

**ప్రధాన నిందితుడు అరెస్ట్..**

ఆసుపత్రిలో చేరిన బాధితుల్లో చాలామంది తీవ్రమైన లక్షణాలతో బాధపడుతున్నారు. కొందరికి చూపు పూర్తిగా కోల్పోవడం, తీవ్రమైన శ్వాసకోశ ఇబ్బందులు, ఆర్గన్ ఫెయిల్యూర్ కావడం వంటి ప్రాణాంతక సమస్యలు తలెత్తినట్లుగా వైద్యులు వెల్లడించారు. దీంతో మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని సమాచారం. అయితే పోలీసుల ప్రాథమిక విచారణలో భాగంగా బాధితులు మద్యంలో మిథనాల్ సాధారణం కంటే ఎక్కువ మోతాదులో కలిపినట్లుగా గుర్తించారు. అయితే, ఈ కల్తీ మద్యాన్ని స్థానికంగా తయారు చేసి, సరఫరా చేసినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న ప్రధాన నిందితుడు యోగేష్ వాంఖడేను పోలీసులు ఇప్పటికే అరెస్ట్ చేశారు. ఈ ముఠా వెనుక ఇంకా ఎవరెవరు ఉన్నారు. రసాయనాలను ఎక్కడి నుంచి సరఫరా చేశారు? అనే కోణంలో పోలీసులు దర్యాప్తును ముమ్మరం చేశారు.




# ఉగ్రవాదంపై ద్వంద్వ విధానాలు వద్దు..

## అజిత్ దోవల్ సంచలన వ్యాఖ్యలు

**హైదరాబాద్ పల్స్ న్యూస్, మే 29, సెంట్రల్ బ్యూరో:** రష్యా రాజధాని మాస్కోలో జరిగిన మొదటి ఇంటర్నేషనల్ సెక్యూరిటీ ఫోరమ్ సదస్సులో భారత జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోవల్, రష్యా సెక్యూరిటీ కౌన్సిల్ సెక్రటరీ సెర్గీ షోయిగుతో సమావేశమయ్యారు. రక్షణ, భద్రత, ఇంధనం, ఆర్థిక రంగాలలో ఇరు దేశాల మధ్య కొనసాగుతున్న సహకారాన్ని ఈ సందర్భంగా వారు సమీక్షించారు. అలాగే త్వరలో న్యూఢిల్లీలో జరగబోయే బ్రిక్స్ ఎన్ఎస్ఏ సమావేశంపై కూడా ఇరుపక్షాలు చర్చించుకున్నాయి. ఈ సమావేశంలో అజిత్ దోవల్ అంతర్జాతీయ వేదికలపై కీలక వ్యాఖ్యలు చేశారు. రెండో ప్రపంచ యుద్ధం (1945) తర్వాత ఏర్పాటైన అంతర్జాతీయ సంస్థలు, నిర్మాణాలను ప్రస్తుత భద్రతా సవాళ్లకు అనుగుణంగా తక్షణమే సంస్కరించాల్సిన అవసరం ఉందని ఆయన నొక్కిచెప్పారు. ఈ సంస్కరణలు గ్లోబల్ సౌత్ (అభివృద్ధి చెందుతున్న) దేశాలకు విస్తృత ప్రాతినిధ్యాన్ని కల్పించేలా ఉండాలని కోరారు. అలాగే పశ్చిమ ఆసియాలోని ప్రస్తుత పరిస్థితులపై ప్రత్యేక దృష్టి సారించాలని, హార్ముజ్ జలసంధి, ఎర్రసముద్రం వంటి అంతర్జాతీయ జలమార్గాల గుండా సురక్షితమైన, నిరంతరాయమైన నౌకాయానాన్ని నిర్ధారించడం అత్యంత ప్రాధాన్యతతో కూడుకున్నదని స్పష్టం చేశారు. ఉగ్రవాదానికి వ్యతిరేకంగా సాగే పోరాటంలో ఎలాంటి




ద్వంద్వ విధానాలు (డబుల్ స్టాండర్డ్స్) ఉండకూడదని దోవల్ స్పష్టం చేశారు. ఉగ్రవాద స్పాన్సర్లను సమర్థించాలా లేక నిర్ణయాత్మక చర్యలతో వారిని అడ్డుకోవాలా అనేది బాధ్యతాయుతమైన దేశాలు తేల్చుకోవాలని పిలుపునిచ్చారు. జమ్మూ కాశ్మీర్‌లోని పహల్గామ్‌లో పాకిస్థాన్ ఆధారిత లష్కరే తోయిబా అనుబంధ సంస్థ అయిన 'ది రెసిస్టెన్స్ ఫ్రంట్' జరిపిన ఉగ్రదాడిని ప్రస్తావిస్తూ.. మత ప్రాతిపదికన జరిగిన ఈ లక్షిత దాడిలో 26 మంది ప్రాణాలు కోల్పోయారని ఆయన గుర్తుచేశారు.

# త్వరగా బరువు తగ్గుతున్నారా? అయితే మీరు ప్రమాదంలో పడ్డట్లే!

తక్కువ రోజుల్లోనే ఎక్కువ బరువు తగ్గాలని చాలా మంది కఠినమైన డైట్‌లు చేస్తుంటారు. ముఖ్యంగా నగరాల్లో ఊబకాయం సమస్య పెరుగుతుండటంతో బరువు తగ్గాలనే ఆరాటం ఎక్కువైంది. ఇలా ఒక్కసారిగా కిలోల కొద్దీ బరువు తగ్గడం వల్ల శరీరానికి ఎంత నష్టం జరుగుతుందో చాలా మందికి తెలియదు. వైద్య నిపుణుల ప్రకారం.. వేగంగా బరువు తగ్గితే శరీరంలో కొవ్వు కంటే కీలకమైన కండరాలే కరిగిపోతాయి. ఇది శరీర జీవక్రియ (మెటబాలిజం) రేటును శాశ్వతంగా దెబ్బతీస్తుంది.

**కండరాలను ఎందుకు కరిగిస్తుంది?**

మనం తీసుకునే ఆహారాన్ని ఒక్కసారిగా తగ్గించినప్పుడు మన శరీరం దాన్ని ఒక ప్రమాదకరమైన కరవు పరిస్థితిగా భావిస్తుంది. ప్రాణాలు కాపాడుకోవాలనే రక్షణ చర్యలో భాగంగా తనలో ఉన్న కొవ్వును దాచిపెట్టి జీవక్రియకు అవసరమైన శక్తి కోసం కండరాలను కరిగించడం మొదలుపెడుతుంది. కండరాలు నిరంతరం క్యాలరీలను ఖర్చు చేసే ఇంజన్ లాంటివి. నిద్రపోతున్నా, విశ్రాంతి తీసుకుంటున్నా అవి శక్తిని వాడుకుంటూనే ఉంటాయి. ఇలా కండరాలు తగ్గిపోతే మన శరీరం రోజువారీగా క్యాలరీలను ఖర్చు చేసే సామర్థ్యం కూడా పడిపోతుంది.

**మళ్లీ పాత పద్ధతికి వస్తే**

కఠినమైన డైటింగ్ ఆపేసి తిరిగి సాధారణ ఆహారం తీసుకోవడం ప్రారంభించగానే అసలు సమస్య మొదలవుతుంది. కండరాలు తగ్గిపోవడం వల్ల శరీరంలో క్యాలరీలు కరిగే సామర్థ్యం (మెటబాలిజం) అప్పటికే తగ్గిపోతుంది. దీనివల్ల మనం తినే సాధారణ ఆహారంలోని క్యాలరీలు కూడా కరగవు. ఫలితంగా మునుపటి కంటే చాలా వేగంగా శరీరంలో కొవ్వు పేరుకుపోయి మళ్లీ బరువు పెరుగుతారు. దీనికంటే క్రమంగా బరువు తగ్గడమే సురక్షితమని వైద్య పరిశోధనలు స్పష్టం చేస్తున్నాయి.

**సురక్షితంగా బరువు తగ్గడం ఎలా?**

-నిత్యం తీసుకునే ఆహారంలో ఒకేసారి కాకుండా కేవలం 300 నుంచి 500 క్యాలరీలు మాత్రమే తగ్గించాలి. దీనివల్ల శరీరం ప్రమాదాన్ని గుర్తించదు.

-ప్రతి భోజనంలోనూ తగినంత ప్రొటీన్ ఉండేలా చూసుకోవాలి. ఇది బరువు తగ్గుతున్నప్పుడు కండరాలు కరిగిపోకుండా కాపాడుతుంది.

-వారంలో కనీసం మూడు సార్లు బరువులు ఎత్తే వ్యాయామాలు చేయడం వల్ల కండరాలు బలంగా ఉంటాయి. కేవలం కొవ్వు మాత్రమే కరుగుతుంది.

-బరువును చూసే యంత్రంపై కిలోల సంఖ్యను మాత్రమే కాకుండా ఒంటికి బట్టలు ఎలా సరిపోతున్నాయి, శరీరంలో ఉత్సాహం ఎలా ఉందనే విషయాలను గమనించుకోవాలి.



# ఐరాస వేదికపై భారత నారీ శక్తి జయకేతనం..!

## ఎవరీ మేజర్ అభిలాష బరాక్..?




**హైదరాబాద్ పల్స్ న్యూస్, మే 29 :** ప్రపంచ యవనికపై భారతదేశ కీర్తి కిరీటంలో మరో ముత్యం చేరింది. ఐక్యరాజ్యసమితి శాంతి పరిరక్షక దళంలో అత్యుత్తమ సేవలు అందిస్తూ, అంతర్జాతీయ వేదికపై భారత నారీ శక్తి సామర్థ్యాన్ని చాటిచెప్పిన మేజర్ అభిలాష బరాక్‌ను ప్రతిష్టాత్మక అవార్డు వరించింది. ఐక్యరాజ్యసమితి ఆమెకు "2025 మిలిటరీ జెండర్ అడ్వకేట్ ఆఫ్ ది ఇయర్" అవార్డును ప్రకటించింది.

'అంతర్జాతీయ ఐక్యరాజ్యసమితి శాంతి పరిరక్షకుల దినోత్సవం' (మే 29, 2026) సందర్భంగా న్యూఢిల్లీలో ఐక్యరాజ్యసమితి ఇండియా ఈ అధికారిక ప్రకటన చేసింది. ఇప్పటికే భారత సైన్యంలో 'తొలి మహిళా కంబాట్ హెలికాప్టర్ పైలట్'గా చరిత్ర సృష్టించిన మేజర్ అభిలాష, ఇప్పుడు గ్లోబల్ వేదికపై దేశం గర్వపడేలా చేశారు.

**లెబనాన్‌లో భారత 'నారీ శక్తి' ఘనత:**

ప్రస్తుతం తీవ్ర ఉద్రిక్తతలు ఉన్న లెబనాన్‌లో ఐక్యరాజ్యసమితి తాత్కాలిక దళంలో మేజర్ అభిలాష బరాక్ సేవలు అందిస్తున్నారు. అక్కడ భారత బెటాలియన్‌కు చెందిన 'మహిళా ఎంగేజ్‌మెంట్ టీమ్' కమాండర్‌గా ఆమె అద్భుత నాయకత్వ లక్షణాలను ప్రదర్శించారు. యుద్ధాలు, ఘర్షణలతో నలిగిపోయే ప్రాంతాల్లో లింగ సమానత్వాన్ని ప్రోత్సహించడంలో, మహిళా సంవేదనాత్మక శాంతి పరిరక్షణను ముందుకు తీసుకెళ్లడంలో ఆమె చూపిన చొరవను ఐక్యరాజ్యసమితి ప్రత్యేకంగా కొనియాడింది. ఈ మేరకు ఐక్యరాజ్యసమితి ఇండియా, ఐక్యరాజ్యసమితిలో భారత శాశ్వత మిషన్ తమ 'ఎక్స్' (ట్విట్టర్) ఖాతాల ద్వారా మేజర్ అభిలాషకు ఘనంగా అభినందనలు తెలిపాయి.

**5,000 మంది మహిళల జీవితాల్లో వెలుగులు:**

ఒక ఫ్రంట్‌లైన్ కమాండర్‌గా మేజర్ అభిలాష కేవలం సరిహద్దు రక్షణకే పరిమితం కాలేదు, అక్కడి స్థానిక సమాజంతో మమేకమయ్యారు. లెబనాన్‌లోని 5,000 మందికి పైగా మహిళలు, యువతులు మరియు బాలికల కోసం వృత్తి విద్యా శిక్షణ, విద్యా కార్యక్రమాలు, ఉచిత ఆరోగ్య శిబిరాలను నిర్వహించారు. ఘర్షణల వల్ల సర్వస్వం కోల్పోయిన మహిళలు ఆర్థికంగా,




సామాజికంగా సాధికారత సాధించేలా ఆమె చేసిన కృషి అంతర్జాతీయ సమాజాన్ని ఆకర్షించింది. అంతేకాకుండా, తోటి శాంతి పరిరక్షక సైనికులకు లింగ సంవేదనపై ప్రత్యేక శిక్షణ ఇవ్వడంలో ఆమె కీలక పాత్ర పోషించారు.

**హాట్రిక్ సాధించిన భారత్.. మూడోసారి ప్రతిష్టాత్మక అవార్డు!**

ప్రపంచవ్యాప్తంగా వందలాది దేశాల సైనికులు పోటీపడే ఈ అత్యున్నత అవార్డును ఒక భారతీయ సైనిక అధికారి అందుకోవడం ఇది మూడోసారి. గతంలో భారతదేశానికి చెందిన మేజర్ సుమన్ గవాణి (2019), మేజర్ రాధికా సేన్ (2024) ఈ పురస్కారాన్ని గెలుచుకోగా, ఇప్పుడు మేజర్ అభిలాష బరాక్ (2025) ఆ లీగసీని కొనసాగిస్తూ భారత్‌కు 'హాట్రిక్' విజయాన్ని అందించారు. లెబనాన్‌లోని భారత రాయబార కార్యాలయం సైతం మేజర్ అభిలాష దేశ కీర్తిని దశదిశలా వ్యాపింపజేసిందని ప్రశంసల జల్లు కురిపించింది.

# గుడ్‌న్యూస్.. తెలంగాణలో లక్ష ఇళ్ల నిర్మాణానికి ఆమోదం.. 12,000 యూనిట్లతో పైలట్ ప్రాజెక్ట్




హైదరాబాద్ పల్స్ న్యూస్, మే 29, మెయిన్ డెస్క్: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 'కోర్ అర్బన్ రీజియన్ ఎకానమీ' ప్రాంతాలు, మున్సిపల్ కార్పొరేషన్ల పరిధిలో తక్కువ ఆదాయ వర్గాలు, మధ్య ఆదాయ వర్గాల కోసం లక్ష సరసమైన ఇళ్ల నిర్మాణానికి సూత్రప్రాయ ఆమోదం తెలిపింది. రవాణా, రోడ్లు, భవనాల (గృహ నిర్మాణ) శాఖ జారీ చేసిన జీవో (జీ.ఓ. ఎమ్ఎస్. నెంబర్. 23) ప్రకారం, ప్రధానమంత్రి ఆవాస్ యోజన నిబంధనలకు అనుగుణంగా 70,000 ఎల్.ఐ.జి ఫ్లాట్లు, 30,000 ఎం.ఐ.జి ఫ్లాట్లను నిర్మించనున్నారు. అంతేకాకుండా, ఈ ప్రాంతాల్లో ముందుగా 12,000 ఫ్లాట్లతో ఒక పైలట్ ప్రాజెక్టును చేపట్టేందుకు తెలంగాణ హౌసింగ్ బోర్డుకు ప్రభుత్వం అనుమతి ఇచ్చింది. ఈ పథకం కింద ఎల్.ఐ.జి లబ్ధిదారులకు ఒక్కో యూనిట్‌పై రూ. 5 లక్షల సబ్సిడీ అందుతుంది. లబ్ధిదారుల నుంచి స్థలం లేదా భూమి ఖర్చు వసూలు చేయరు. దానిని ప్రభుత్వం లేదా హౌసింగ్ బోర్డు వాటాగా పరిగణిస్తారు. అర్హులైన లబ్ధిదారుల పేరిట ఫ్లాట్లతో పాటు భూమిలో అవిభాజ్య వాటాను కూడా కలిపి రిజిస్ట్రేషన్ చేస్తారు. ఎలాంటి యాజమాన్య వివాదాలు లేని ప్రభుత్వ భూములను గుర్తించి, అక్కడ మౌలిక సదుపాయాలు ఉండేలా చూడాలని అధికారులను ఆదేశించారు. ఈ ప్రాజెక్టుకు ప్రభుత్వం నుంచి నేరుగా బడ్జెట్ నిధులు కేటాయించరు. తెలంగాణ హౌసింగ్ బోర్డు తన సొంత వనరులతోనే దీనిని అమలు చేస్తుంది. గతంలో డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల పథకానికి అమలు చేసిన ప్రత్యేక టెండర్ నిబంధనలనే ఈ ప్రాజెక్టుకు కూడా అనుసరిస్తారు. పథకం అమలుకు అవసరమైన డిమాండ్ సర్వేలు, నోటిఫికేషన్లు, ఇతర మార్గదర్శకాలను జారీ చేసే పూర్తి అధికారాన్ని ప్రభుత్వం హౌసింగ్ బోర్డుకు అప్పగించి

# అమెరికాలో ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న "మీట్ & గ్రీట్" విజయవంతం

### తెలంగాణ సమస్యలు, రాజ్యాధికార పోరాటం పై సుదీర్ఘ చర్చ
### టీటీజీఏ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానం



**హైదరాబాద్ పల్స్ న్యూస్, మే 29, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి :** హార్మోనీ డిస్ట్రిక్ట్ (అమెరికా) తెలంగాణ రాజ్యాధికార పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు, ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న అమెరికా పర్యటనలో భాగంగా గురువారం రోజున హార్మోనీ డిస్ట్రిక్ట్‌లో తెలుగు తెలంగాణ గ్లోబల్ అసోసియేషన్ (టీటీజీఏ) ఆధ్వర్యంలో నిర్వహించిన "మీట్ ఑ గ్రీట్" కార్యక్రమానికి ప్రవాస తెలంగాణ బిడ్డల నుండి విశేష స్పందన లభించింది. అమెరికాలోని వివిధ ప్రాంతాల నుండి తరలివచ్చిన తెలంగాణ వాసులు మల్లన్న కి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ముఖాముఖి (మీట్ ఑ గ్రీట్) కార్యక్రమంలో ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న ప్రవాస ప్రతినిధులతో సుదీర్ఘంగా మాట్లాడారు. ప్రస్తుతం తెలంగాణ సమాజం ఎదుర్కొంటున్న విభిన్న సమస్యలు, బీసీల రాజకీయ వెనుకబాటుతనం, అగ్రవర్ణాల దోపిడీ విధానాలపై ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. వీటన్నింటికీ ప్రత్యామ్నాయంగా బీసీ రాజ్య స్థాపనే లక్ష్యంగా తాను 'తెలంగాణ రాజ్యాధికార పార్టీ'ని ఎందుకు ఏర్పాటు చేయాల్సి వచ్చిందో స్పష్టమైన కారణాలను వివరించారు. (ఎన్నారై)ల సంక్షేమం కోసం ఒక బలమైన పాలసీ ఉండాల్సిన ఆవశ్యకతను కూడా ఈ సందర్భంగా ఆయన వివరించారు. మల్లన్న ప్రసంగానికి, ఆయన ఆశయాలకు ప్రభావితులైన ఎన్నారైలు తాము చేస్తున్న రాజ్యాధికార పోరాటానికి సంపూర్ణ మద్దతు ప్రకటించారు. తెలంగాణ భవిష్యత్తు కోసం తమ వంతుగా పలు విలువైన సలహాలు, సూచనలను మల్లన్న కి అందజేశారు. తొలిసారి అమెరికా పర్యటనకు విచ్చేసిన ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న ని (టీటీజీఏ) సభ్యులు శాలువాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమం చివరిలో తీన్మార్ మల్లన్న మాట్లాడుతూ... ఇంతటి భారీ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన టీటీజీఏ నిర్వాహకులకు, ప్రతినిధులకు మరియు తరలివచ్చిన తెలంగాణ వాసులందరికీ పేరుపేరునా హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టీటీజీఏ ముఖ్య నిర్వాహకులు, సభ్యులు మరియు తెలంగాణ వాసులు తదితరులు పాల్గొన్నారు.






Edited, Published and Owned by Konadoddi Naveen Kumar and Printed at Srinith Publications Falcon Printing Press #1-2-201, Shop No.02, Khan Street Zaheerabad 502220.T.G. And Published from #1-2-201, Shop No.02, Khan Street Zaheerabad 502220.T.G. Editor's Konadoddi Naveen Kumar, Dr.Tadhkal Rahul Kumar Reg. No.TEL-TEL/2023/12249. Email.HyderabadPulse23@gmail.com, Web:www.HyderabadPulse.com, Cell: +91-94406 53413, +91-9989834020.